
# హాస్యానందం

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

23వ నవ్వుల వసంతం

సంపూర్ణ హాస్య మాసపత్రిక ఏప్రిల్-2025 ₹25





# బంగార్తల్లి పురస్కారం-2025
## ప్రదానోత్సవం




కె.బిఎన్.కళాశాల ప్రిన్సిపాల్-**డా॥జి.కృష్ణవేణి**, ప్రముఖ సాహితీవేత్త- **డా॥కావూరి సత్యవతి**, ప్రముఖ సాహితీవేత్త- **డా॥కప్పగంతు రామకృష్ణ**, హాస్యానందం ఎడిటర్- **శ్రీ పి.రాము**, ప్రముఖ కార్టూనిస్టు **శ్రీ శర్మ**, కథల పోటీ నిర్వహకులు- **శ్రీ పాలపర్తి శ్రీకాంత్**, హాస్యానందం ఆత్మీయులు **శ్రీ కె.వి.వి.సత్యనారాయణ** సమక్షంలో 'బంగార్తల్లి పురస్కారం అందుకున్న **శ్రీమతి కోటగిరి ఆశాజ్యోతి**






# 'ముక్కు' మీద కార్టూన్ల పోటీ

హాస్యానందం, గోతెలుగు.కామ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్టూన్‌ల పోటీ!

**గడువు తేదీ:**
**15-04-2025**

వ్యాఖ్య రహిత, తక్కువ వ్యాఖ్య గల కార్టూన్లకు ప్రాధాన్యత!

బహుమతి పొందిన కార్టూన్లు గోతెలుగు.కామ్ లో మే1 న, హాస్యానందం మే సంచికలో ప్రచురింపబడతాయి.

మొదటి బహుమతి: రూ. 5,000/-
రెండవ బహుమతి: రూ. 3,000/-
మూడవ బహుమతి: రూ. 2,000/-
మరియు
ప్రత్యేక బహుమతులు (10): 500/-

బహుమతి ప్రదానం:
మే 20, తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ సభావేదికపై

(హాజరు కాలేనివారికి నగదు బహుమతి ఫోన్‌పే లో జమ చేయబడుతుంది)

కార్టూన్లు పంపవలసిన e-mail: goteluguissues@gmail.com

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

జీ'వనం'లో నవ్వు నవ వసంతం

# హాస్యానందం

ఏప్రిల్-2025

23వ సంవత్సరం
250 వ సంచిక

ముఖచిత్రం: సౌందర్య హాసిని

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**
web: **www. hasyanandam.com**

*Full Pillar* : Bnim

*Cartoon Feature Editor*: Bachi

*Creative Team*

Dr. K.Ramakrishna, Bachi
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar,
GopalKrishna, Gandhi, Nagisetty,
Bomman, Dayakar, Sangram, Krishna

*D.T.P:* P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:* Surya

*Publisher& Editor-*
*Ramu.P*

*Well Wishers:*

Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Gudibandi Venkata Reddy
Dr.V.V.Rama Kumar

*Prize Sponsers*

K.V.V.Satyanarayana
*Cartonist* JSR
K.Sundaresayya &
Satyavathi
Md.Raj Mohammed
Nimmi Madhubala
Mallika, Lakshmi
A.V.Krishna Murthy



| సంవత్సర చందా-రూ.300/- (పోస్టల్ చార్జీలు ఉచితం) | 2 సంవత్సరాల చందా-రూ.600/- (పోస్టల్ చార్జీలు ఉచితం) |
|---|---|

**జీవిత చందా- రూ.5000/-లు**

Gpay *or* Ppay # **9849630637**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga, **Risingsun News Agency**
Shop# 5-4-25/b-8, Farman wadi, Abids, Agarwala Sweets lane,
Hyderabad -500001. Mobile# 9666680857, 6301072906.


Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏఏ నవ్వులున్నాయి?...












**కథలు**

| | | |
|---|---|---|
| చిదంబర రహస్యం! | -దినవహి సత్యవతి | -22 |
| పరిష్కారం | -కట్టా రాంబాబు | -30 |
| అద్దెకు వ(ఇ)చ్చిన ఆనందం | -మేడా మస్తాన్ రెడ్డి | -34 |
| ఏదీ వూరికే రాదు... | -పసుపులేటి సుధారాణి | -42 |
| ఓ దెయ్యం ప్రేమ కథ! | -యర్రాబత్తిన మునీంద్ర(చైత్ర శ్రీ) | -46 |

**స్పెషల్స్**

| | | |
|---|---|---|
| బంగార్తల్లి-2025 పురస్కార ప్రదానోత్సవం | | -10 |
| అతి తెలివి | | -45 |
| పరీక్ష కాలం | -పద్మ | -31 |
| ట్రైనింగ్ | -దయాకర్ | -48 |

**శీర్షికలు**

| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| తెలుగా మజాకా?! | -డాక్టర్ కప్పగంతు రామకృష్ణ | -12 |
| వాక్చిత్రం | -సుధామ | -20 |
| స్మైల్‌స్టార్స్ | -బొమ్మన్ | -26 |
| కొత్త పుస్తకాలు | | -41 |
| వెనక్కి వెళ్ళే కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -28 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -38 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |

**సీరియల్**

| | | |
|---|---|---|
| కొంగుచాటు కృష్ణుడు | -యండమూరి వీరేంద్రనాథ్, యర్రంశెట్టి శాయి | -14 |

**కార్టూన్ శీర్షికలు**



| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -16 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -17 |
| నెల నెలా నవ్వుల వెన్నెల | | -32 |
| రిటైర్డ్ లైఫ్ | -బొమ్మన్ | -40 |
| ఈ నెల దినం | -రామ్‌శేషు | -44 |


**ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు**

- జయదేవ్
- సరసి
- లేపాక్షి
- గాంధి
- రామ్‌శేషు
- శర్మ
- ప్రసిద్ధ
- కామేష్
- అరుణ్
- చక్రవర్తి
- సునీల్
- నాగిశెట్టి
- దయాకర్
- ఓంకార్
- శేషిరెడ్డి
- తోపల్లి ఆనంద్
- టి.ఆర్.బాబు
- భాను
- నాథ్
- శంబంగి
- సురేష్
- శాయికృష్ణ
- మోహన్‌కుమార్
- బొమ్మన్
- దొరశ్రీ
- పద్మ
- ప్రసాద్ కాజ
- బీవీఎస్
- శ్రీధర్
- మణి
- శ్రీనివాస్
- ఉత్తమ్
- టి.భాస్కర్
- వర్చస్వి
- జెన్నా
- శ్రీకుమార్
- ఆదినారాయణ
- వర్మ
- సిరి
- జెఎన్నెమ్
- రావు
- జకీర్

**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

# హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు... సన్నిహితులకు హాస్యాభివందనాలు!**

**భా**వోద్వేగం... అదేనండీ ఎమోషన్‌నకు లోనైనప్పుడు మనం కొన్ని నిర్ణయాలు తీసుకోవడమో... స్తబ్ధుగా ఉండిపోవడమో జరుగుతుంటుంది. అయితే 'ఆ' క్షణాలు, మనం పొందే ఆ అనుభూతి, అనిర్వచనీయమైన భావాలు మనం కొన్ని నిర్ణయాలు తీసుకునేట్లు చేస్తుంది. అలాంటి క్షణాల్లో మనం తీసుకునే నిర్ణయం మన జీవితాన్నే మార్చేయొచ్చు!

ఏదైనా ఒక సందర్భంలో మనం భావోద్వేగానికి లోనైనప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది.

ఉదాహరణకి మనం ఉద్యోగరీత్యా దూరంగా ఉన్నప్పుడూ... తప్పని సరిగా మనం హాజరవవలసిన 'సందర్భానికి' చేరుకోలేనపుడు... 'ఈ ఉద్యోగం వలనే కదా నేను ఈ రోజు 'అక్కడ' లేకుండా పోయాననే భావోద్వేగంలో ఉద్యోగం మానేయాలనే నిర్ణయం తీసుకోవటం ఎంతవరకు సబబు?!

అలాంటి సందర్భంలో అప్పటికి మనం ఏం చేయగలమో ఆలోచించడమే మన ప్రధమ కర్తవ్యం. అన్ని క్షణాలు మనకు అనుకూలంగా ఉండవు. ఆ అనుకూలత లేని సందర్భంలో మన జీవితాన్నే కోల్పోయామనే భావన రానీయకూడదు. అలాగని భావోద్వేగం మంచిది కాదని నా ఉద్దేశం కాదు! మనసు తడిని మనకు పరిచయం చేసి... మన బాధ్యతని కూడా గుర్తుచేస్తాయి కొన్ని సందర్భాల్లో!

గతంలో మన జీవితాల్లో జరిగిన ఒక సంతోషకరమైన లేదా బాధాకరమైన విషయాలు గుర్తొచ్చినప్పుడు మన 'ఎమోషన్స్' మనం మనుషులమన్నది గుర్తు చేస్తుందనేది మాత్రం నిజం! అ(ఎ)లాంటి ఎమోషన్స్ ఎదుగుదలకి అడ్డంకి అని భావించే 'ఈ' తరం ఆ భావనని దూరం చేసుకుంటున్నారేమో అనిపిస్తుంది! 'భావోద్వేగాల' అనుభూతిని కాస్త ఓపికగా వారికి వివరించి... యంత్రాలతో పని చేస్తూ యంత్రాలుగా మారకుండా... రాబోవు తరాన్ని మనసున్న మనుషులుగా తీర్చిదిద్దడానికి మన వంతు ప్రయత్నం చేద్దాం! అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ...





✦ **ఆర్.మహిధర్, బెంగళూరు**

ఈ సంవత్సరం మా రాశిఫలాలు తెలుసుకున్నాం. నవ్వుకుంటూ తెలుసుకున్న మా 'గ్రహచారం' పుణ్యమా అని ఈ యేడాదంతా మాకు ఆనందయోగం ఉంటుం దని ఘట్టిగా విశ్వసిస్తున్నాం! పోటీలో గెలు పొందిన కథలు, కార్టూన్లు చాలా బావున్నాయి. ఈనెల హాస్యానందం నోటి నిండా నవ్వుల విందు అందించింది. మీకు అభినందనలు!

✦ **శ్రీలేఖ. పి.ఎస్., సికింద్రాబాద్**

పద్మ కార్టూన్‌లో... 'ఆయుధాల పోటీ అవార్డులు' కార్టూన్ చాలా ఉపయోగం ప్రపంచానికి. చెట్లుకొట్ట రాదు, విధ్వంసం చేయరాదు అని చక్కగా ఉద్బోధి స్తున్నది ప్రపంచానికి. కార్టూన్లు అన్నీ బావున్నాయి. నవ్వులు అమృతగుళికలు... మద్యం, మత్తు పదార్థాలు, పొగాకు అవసరం లేదు ... నవ్వుతూ సమాజం నుండి వచ్చిన సమస్యలు ఎదుర్కుంటూ ముందుకు సాగాలి. అనే శ్రీకాంత్ శర్మ పాలవర్తి గారి మాటలు 'వజ్రాల మూటలు'. అన్ని విద్యా-కేంద్రాలలో, ఆఫీసుల్లో రోజూ ఓ 15 నుండి 30 నిముషాలు అపహాస్యం లేని జోకుల కార్యక్రమంచేపట్టాలి. నవ్వులు నాలుగు విధా లుగా మంచి చేస్తుంది. బీపీ, టెన్షన్, హృదయ రోగాలు దరిచేరవు. ఉన్నా పోతాయి. నొప్పులకు ఉపశమనం లభిస్తుంది.







✦ **పి. వి. పద్మావతి మధు నివ్రితి,హైదరాబాద్**

సంపూర్ణ హాస్య పత్రికలలో 'హాస్యానందం' 'హీరో'. ఎందుకంటే అపహాస్యం, చులకన భావం లేకుండా ఆరోగ్యకరమైన హాస్యంతో 23 వసంతంలోకి అడుగు పెట్టినందుకు. 'భూమ్మీద మానవులు లేక పోతే' అంశం లోని అన్ని కార్టూన్లు 100/100 మార్కులు. వాటిని ఈ-మెయిల్ ద్వారా ఐక్య రాజ్య సమితి కి పంపించ గలరు అని విజ్ఞప్తి. మరియు మార్జాలము లో పెట్టండి ఇంగ్లీష్ లో అర్థం చేర్చి. ప్రజలకు అవగాహన వస్తుంది. తెలుగా మజాకా(రామకృష్ణ) లో 'కాకి పురాణం' బాగా నవ్వించింది. Rice అడిగితే గుప్పెడు బియ్యం పట్రా అనటం హాస్యం+అప్రమత్తం...హెచ్చరిక కూడా! వాక్చిత్రంలో తెలుగు నవ్వుల పాలు (సుధామ)లో ఎలా ఆంగ్ల పదాలు తెలుగులోకి చొచ్చు బడుతున్నాయి అనేది హాస్యం-బాధ రెండూ కలిగించాయి.'బండిర' అట కెక్కింది... కానీ ఈ కాలంలో అటకలు లేవు అనటం-ఒక సృజనాత్మక హాస్యం.

✦ **ఆర్.పూర్ణిమ,అనంతపురం**

ఏప్రిల్ హాస్యానందం చూసి, ఈ ఉత్తరం రాస్తున్నాను. ఇది పత్రికలకి నేను రాసిన మొదటి ఉత్తరం. హాస్యాన్ని చక్కగా పండిస్తున్న... మీ కృషికి అభినందనలు!



# ముళ్లపూడి

# సింగిల్ పేజీ హాస్య కథల పోటీ

**ప్రఖ్యాత రచయిత ముళ్లపూడి వెంకటరమణగారి పుట్టినరోజు జూన్,28 సందర్భంగా**

శ్రీ ఏ.వి.కృష్ణమూర్తి (సికింద్రాబాదు) గారి సౌజన్యంతో

ఎప్పట్లాగే హాస్యానందం ఈ పోటీని నిర్వహిస్తోంది.



**ఎంచక్కా ప్రతి కథకు 1000 రూపాయలు చొప్పున పది బహుమతులు ఉంటాయి**

**నిబంధనలు:**

✦ మీ కథలు రాత ప్రతిలో రెండు పేజీలకు మించకూడదు

✦ తెలుగుతనం ఉట్టిపడేలా కథలు ఉండటమే కాదు... నవ్వు కూడా రావాలండోయ్!

**కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ మే-10,2025.**

**కథలు ఈ మెయిల్‌కి పంపండి- hasyanandampoteelu@gmail.com**


అక్షజ్ఞ పబ్లికేషన్స్
AKSHAGNA PUBLICATIONS
ఆహ్వానము
విశ్వావసు ఉగాది పురస్కారాలు
స్వీకర్తలు
ఝాన్సీ గారు
నటి
కుప్పిలి పద్మ గారు
రచయిత్రి
ఉపద్రష్ట సునీత గారు
గాయని
స్వప్న గారు
జర్నలిస్ట్
హిమాన్సి గారు
నర్తకి
అయినంపూడి శ్రీలక్ష్మి గారు
కవయిత్రి
ఆహ్వానించువారు:
విద్యావెంకట్, బ్నిం అక్షజ్ఞ పబ్లికేషన్స్
తేదీ: 5, ఏప్రిల్ 2025, సాయంత్రం 6:00గంటలకు
వేదిక: తెలుగు యూనివర్సిటీ, నాంపల్లి, హైదరాబాద్


# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు


**4000 రూపాయల బహుమతులు**

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **ప్రతి నెలా** హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు **ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**



'కార్టూన్ మిత్ర'
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.











**శ్రీమతి నమ్మి మధుబాల**
**(బాపు) రమణల లోగిలి-ఫేస్బుక్ గ్రూప్)**

కార్టూన్ కళ పై ఆరాధనతో... ఈ మూడు ప్రోత్సాహక బహుమానం ఇస్తున్నారు.


- మొదటి బహుమతి- **రూ.500/-లు**
- రెండవ బహుమతి- **రూ.300/-లు**
- మూడవ బహుమతి- **రూ.200/-లు**






కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.







**శ్రీ కుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.






కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి
**500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.






**దివ్యశ్రీ శ్రీమతి చిట్టావఝుల యల్లారి**
**బాల వెంకట సత్య సూర్యకాంతం** జ్ఞాపకార్థం
కుమార్తెలు **మల్లిక, లక్ష్మీ** అందిస్తున్న
ప్రోత్సాహక బహుమానం-
**500 రూపాయలు**




## ప్రతి నెలా బహుమతులే!

కార్టూనిస్టు మిత్రులకు నమస్కారం. ప్రతి నెలా హాస్యానందంకు వచ్చే కార్టూన్లలోంచి **8 మంచి కార్టూన్లకు బహుమతులు** ఇస్తున్నారు కార్టూన్ ఇష్టులు! మీరు ఇక నుంచి పంపే కార్టూన్లకు బహుమతి రావాలనే ఉద్దేశంతోనే కార్టూన్లు గీయండి! సందేశాలున్నప్పటికీ హాస్యం మాత్రం 'మిస్' కాకుండ చూస్కొంటే... మీకు బహుమతి 'మిస్' అవ్వదు. ఆల్ ది బెస్ట్!



# బంగార్తల్లి-2025

## పురస్కార ప్రదానోత్సవం!

- ✦ పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక మినీ హాస్య కథల పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం
- ✦ NCCF వారు నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం.
- ✦ 'భూమ్మీద మనుషులు లేక పోతే' అంశంతో నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం.




**హా**స్యానందం పత్రిక వ్యవస్థాపక సంపాదకులు శ్రీ రాముపండాగారి మాతృమూర్తి **దివ్యశ్రీ జంబువతిగారి** జయంతి సందర్భంగా ఏటా అందిస్తున్న **బంగార్తల్లి పురస్కార ప్రదానోత్సవం** మార్చి,23వ తేదీన కె.బి.ఎన్ కళాశాల, విజయవాడ రీడింగ్ రూమ్‌లో వైభవంగా జరిగింది.

ఈ సభలో అతిథులుగా–**డా॥ జి.కృష్ణవేణి,** ప్రిన్సిపాల్, కె.బి.ఎన్. కళాశాల, విజయవాడ; **డా॥కావూరి సత్యవతి,** సాహితీవేత్త; **శ్రీ పాలపర్తి శ్రీకాంత శర్మ,** కథల పోటీ నిర్వాహకులు; **శ్రీ కె.వి.వి.సత్యనారాయణ,** హాస్యానందం ఆత్మీయులు; **శ్రీ పి.వి.రామశర్మ,** ప్రముఖ కార్టూనిస్టు పాల్గొన్నారు.

ప్రముఖ కార్టూనిస్టు పద్మదాస్ మిత్రబృందంచే ప్రదర్శించబడిన హాస్య ప్రహసనాలతో ఈ కార్యక్రమం మొదలయింది.

బంగార్తల్లి పురస్కారం గురించి శ్రీమతి ప్రియాంక పరిచయం చేశారు.

'జన్మనిచ్చిన తల్లి పేరిట, తనకో గుర్తింపునిచ్చిన ప్రచురణరంగానికి సేవలు చేస్తున్న ఒక మహిళకు ప్రతియేడాది ఈ బంగార్తల్లి పురస్కారం అందిస్తున్నామ'ని హాస్యానందం రాము చెప్పారు.

గత ఇరవై ఏళ్ళుగా అక్షరాలను గ్రంథస్థం చేస్తున్న **శ్రీమతి కోటగిరి ఆశాజ్యోతి గారికి,** పదివేల రూపాయలు, జ్ఞాపిక, సన్మాన పత్రం, శాలువతో సత్కరించి, **బంగార్తల్లి పురస్కారం** ముఖ్యఅతిథుల చేతుల మీదుగా అందజేసారు.

ఈ సభలో ప్రముఖ హాస్య రచయిత శ్రీవడ్లమన్నాటి గంగాధర్ సంకలనం చేసిన మినీ హాస్య కథల పుస్తకం **హాస్యానందం-2** ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.

ఈ సభలో... పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక **మినీ హాస్య కథల పోటీలో** విజేతలకు, 'భూమ్మీద మనుషులు లేకపోతే' అంశంతో నిర్వహించిన **కార్టూన్ల పోటీలో** విజేతలకు మరియు ఎన్.సి.సి.ఎఫ్ **కార్టూన్ల పోటీలో** విజేతలకు బహుమతి ప్రదానం చేసారు.

ఎన్.సి.సి.ఎఫ్ సభ్యులయిన కార్టూనిస్టులు శ్రీయుతులు శర్మ, టి.ఆర్.బాబు,లాల్,రఘుగార్లు హాస్యానందం రాముగారికి, సత్కరించి అభినందనలు తెలియజేసారు.

ప్రముఖ కవి, రచయిత, కె.బి.ఎన్. కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతు రామకృష్ణగారు సభని ఆద్యాంతం ఆహ్లాదంగా నిర్వహించారు. హాస్యానందం ఏర్పాటు చేసిన విందు భోజనంతో కార్యక్రమం ముగిసింది.

**–ఆర్కే**





హాస్యానందం-2 హాస్యకథల సంకలనం ఆవిష్కరణ



రాముగారిని సత్కరిస్తున్న ఎన్.సి.సి.ఎఫ్ సభ్యులు

## NCCF నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం.










పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక మినీ హాస్య కథల పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం











## 'భూమ్మీద మానవులు లేక పోతే' అంశంతో నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం.















డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
*తెలుగు అధ్యాపకుడు, కె.బి.ఎన్ కళాశాల, విజయవాడ*
90320 44115

**ఆధునికత పెరిగిన ఇప్పటి తరంలో భాష కూడా ఎన్నో ఆధునిక పోకడలు పోతోంది. దీని వల్ల అర్థాలు మారి అనర్థాలు జరుగుతున్నాయి. తెలుగు మాట్లాడే క్రమంలో జరిగే పొరపాట్లు, వాటివల్ల జరిగే తప్పులు, వాటిని సరిచేసుకోవాల్సిన విధానాలు అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో... భాషా చమత్కారాన్ని ఉపయోగిస్తూ చేస్తున్న ప్రయత్నం ఇది. అయితే మన జీవితంలో చొచ్చుకొని వచ్చిన ఇంగ్లిషుని కూడా మనం ఎలా తప్పుగా వాడుతున్నామో ఈ నెల చూద్దాం!**

**(గత సంచిక తరువాయి)**

**మ**న శ్రీనివాస్ గారికి అంతర్జాతీయంగా పేరు వస్తే మనకూ ఆనందమే కదా... కానీ, ఇక్కడ నువ్వొక విషయం గమనించాలి రత్నం... ఆయనకు ఎప్పటికీ నోబుల్ ప్రైజ్ రాదు!...ఇంకా పదం పూర్తిగా పలికానో లేదో....

“ఆc... అవునవును! ఆయనకు ఏ అవార్డూ రాదు. అన్నీ మీకే వస్తాయి... ఇంకొకళ్ళకి అవార్డు వస్తే తప్పేంటేట!...” అంటూ రత్నం రుసరుసలాడింది.


“నేననేది ఆయన అవార్డుకు అర్హుడు కాదని కాదు... ఆ పదాన్ని **నోబుల్‌ప్రైజ్** అని ఉచ్చరించకూడదు. రాయకూడదు కూడా! **‘నోబెల్ ప్రైజ్’** అని రాయాలి. ‘నోబెల్’ (Nobel) అనే పదం వ్యక్తి పేరు. ఆయన పేరు మీద నోబెల్ ప్రైజ్ ఇస్తారు. నోబుల్ (Noble) అంటే ఉదాత్తమైన అని అర్థం. అలాగే, ‘మాగ్నేట్’ (magnet) అని రాయాలి. అలాగే పలకాలి కూడా. మాగ్నేట్ అంటే పలుకుబడి, ప్రభావం బాగా కలిగినవాడు అని అర్థం. వ్యాపార రంగంలో బాగా పలుకుబడి కలిగినవాడు కాబట్టి బిజినెస్ మాగ్నేట్ అనాలి. ‘మాగ్నెట్’ (megnet) అంటే అయస్కాంతం అని అర్థం...

ఎంతగొప్ప వాడైనా, ఎంత సామర్థ్యం కలిగినవాడైనా ఆయన్ని మిషన్‌గన్ లాంటి వ్యక్తి అనకూడదు. అసలా పదానికి, ఈయన వ్యక్తిత్వానికి అర్థం సరిపోదు. ‘మెషీన్ గన్’ (machine gun) అనాలి. అలాగే రాయాలి కూడా. ‘మిషన్’ (mission) అంటే ప్రత్యేకమైన పనికోసం ఏర్పాటైన బృందం అని అర్థం.

ఆయన ఎంత నిజాయితీపరుడైనా హానస్టీ అని గానీ, హానెస్టీ అని కానీ అనకూడదు. రాయకూడదు. ఆ పదాన్ని ‘ఆనెస్టీ’ (honesty) అని పలకాలి. ఇలాంటిదే సింబాలిజమ్ (symbolism) అనే పదం కూడా. ఈ పదాన్ని ‘సింబలిజం’ అని పలకాలి.”

“అయ్యా! మహానుభావా... ఆపండి! మీ దెబ్బకి ఉన్న ఉత్సాహం, ఆనందం కాస్తా ఆవిరైపోయాయి. ఏదో మన ఊరి పెద్దమనిషి కదా సంతోషించాను...” అంటూ రత్నం నెత్తిన చెయ్యి పెట్టి... “ఇప్పటిదాకా మీ తెలుగు దెబ్బ లతో మమ్మల్ని వాయించారు. ఇప్పుడు ఇంగ్లీషులోకి కూడా ప్రవేశించారు. ఏంటిది?” అంటూ దిగాలుగా ముఖం పెట్టింది.

“అవును...రత్నం! ఏ భాష అయితే ఏమిటి?! ప్రతి పదాన్నీ అర్థవంతంగా పలకాలి. స్పష్టంగా, దోషాల్లేకుండా రాయాలి. ఇంకోమాట




చెప్పనా... **ఇంగ్లీషు** అనకూడదు. **‘ఇంగ్లిషు’** అనాలి. అలాగే రాయాలి కూడా. నిజానికి ఇక్కడ ఇంగ్లిషు పదాల్ని తెలుగులో రాసేటప్పుడు, పలికేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే, తెలుగు పదాల మాదిరిగానే అర్థాలు మారిపోతాయి. ఒక్కోసారి విపరీతార్థాలు, వ్యతిరేకార్థాలూ వచ్చే ప్రమాదమూ ఉంది....చాన్స్, చాయిస్ అనే పదాలు తీసుకుందాం. చాన్స్ (chance) అంటే అవకాశం. చాయిస్ (choice) అంటే ఎంపిక... ‘నేనూ మాట్లాడుతాను. నాకు చాయిస్ ఇవ్వండి’ అనకూడదు. చాన్స్ ఇవ్వండి అనాలి...

ఆల్టర్నేటివ్, ఆల్టర్నేట్ అనే పదాలు ఉపయోగించేటప్పుడు చాలామంది పొరపాటు పడుతుంటారు. ఆల్టర్నేట్ డేస్ (alternate) అంటే రోజు విడిచి రోజు అని అర్థం. ఆల్టర్నేటివ్ (alternative) అంటే ప్రత్యామ్నాయం లేదా మరో మార్గం అని అర్థం...

....రత్నం! ఇంకో పదం చెబితే ఆశ్చర్యపోతావు. సరదాకి చెబుతున్నాను కానీ, నాతో వేగలేక నువ్వెప్పుడైనా డైవర్స్ ఇద్దామనుకున్నావే అనుకో! కచ్చితంగా ఇవ్వలేవు. ఎందుకంటే డైవర్స్ అనే పదానికి అర్థం వేరు. విడాకులు తీసుకోవడం అనే అర్థంలో అయితే 'డివాస్' (divorse) అని పలకాలి. కనీసంగా 'డివోర్స్' అన్నా పర్వాలేదు. 'డైవర్స్' (diver) అంటే డైవ్ చేసే వాళ్ళు అని అర్థం. అదే పదానికి స్పెల్లింగ్ మార్చి 'డైవర్స్' (diverse) అని రాసామనుకో, ఆ పదానికి 'భిన్నమైన' అని అర్థం వస్తుంది. పలికే ఉచ్చారణ ఒకటే అయినా సందర్భాన్ని బట్టి స్పెల్లింగ్ మారుతుంది. స్పెల్లింగ్‌ని తప్పుగా పలికితే అర్థం మారుతుంది.

సాధారణంగా మనం రోజువారీగా ఉపయోగించే పదాల్లో... **ప్రజెంటేషన్** అనకూడదు. **ప్రెజెంటేషన్** అనాలి. **కాన్సంట్రేషన్** అని పలకడం సరైంది కాదు. **కాన్సెంట్రేషన్** అని పలకాలి.

ఏదైనా దారివెంట వెళ్ళేటప్పుడు **'ఫోర్ లైన్స్ రోడ్'** అంటాం. అది తప్పు. **'ఫోర్ లేన్ రోడ్'** అని పలకాలి.




ప్రోగ్రాంకి ఫలానా **సెలబ్రిటీ** వస్తున్నారు అనకూడదు. **'సెలెబ్రిటీ'** అని పలకాలి.

**జనరేషన్**గ్యాప్ చాలా ఎక్కువగా ఉంటోంది అనకూడదు. **'జెనరేషన్'** అనాలి. **'డ్రస్సింగ్ టేబుల్'** ఏ ఇంట్లోనూ ఉండదు. ఎందుకంటే, ఆ పదాన్ని **'డ్రెసింగ్ టేబుల్'** అని పలకాలి.

ఫలానా ఫంక్షన్‌కి వెళ్ళినప్పుడు **'మెమెంటో'** ఇచ్చారు అనాలే కానీ **మొమెంటో, మెమొంటో** అని ఉచ్చరించకూడదు.

నీకు ఏదైనా పని చాలా తొందరగా అవ్వాలని ఉన్నా దాన్ని **'అర్జెంట్'** అనాలే కానీ... **'అర్జంట్'** అనకూడదు.

నువ్వు పనిచేసుకుంటున్నప్పుడు పిల్లలు వచ్చి ఏదైనా అల్లరి చేసారనుకో... వాళ్ళు **డిస్టబ్** చేసారు అనకూడదు. కేవలం **'డిస్టర్బ్'** చేసారు అనాలి. అంతేకాదు... ఏదైనా వేడుక చేసినప్పుడు ఇల్లు బాగా **డెకరేషన్** చేసారు అనకూడదు. **'డెకొరేషన్'** అనాలి. **'కరెంట్'** పోయింది అనాలి కానీ **'కరంటు'** అనకూడదు. ఇంకా..."

"స్వామీ! ఆపండి మీ గోల..." అంటూ రత్నం శంకరాభరణం శంకరశాస్త్రి తరహాలో గట్టిగా అరిచింది.

"నా బుర్ర వేడెక్కిపోతోంది. మీరూ మీ స్పెల్లింగ్‌ల గోల. ఇప్పటిదాకా తెలుగు తెలుగు అని చంపారు. ఇప్పుడు ఇంగ్లిషు మొదలు పెట్టారు. మీలాంటి వాడే పిచ్చి తగ్గింది రోలు తలకు చుట్టండి అన్నాడట. అలా ఉంది మీ వ్యవహారం. అయినా... నాకు తెలివిలేక మిమ్మల్ని కట్టుకున్నాను కానీ... నిక్షేపంలాంటి బెంగళూరు సాఫ్ట్‌వేర్ సంబంధం...." అంటూ పాతపాట మొదలుపెట్టేసరికి...


నా చిన్నారి మనోజ్ఞ– "అమ్మా! సమోసాల బండీ వచ్చిందే..." అంటూ అరిచింది.

అంతే... మెరుపుతీగలా మాయమైంది రత్నం.

"మా నాన్న బంగారం..." అంటూ నా చిన్న తల్లి బుగ్గల మీద ముద్దుల వాన కురిపించింది.

**(సశేషం)**





కథ-కథనం

యండమూరి వీరేంద్రనాథ్

యర్రంశెట్టి శాయి





# కొంగుచాటు కృష్ణుడు



**గతంలో...** మనుషుల్ని సృష్టించడం చాలా సులభమని, భర్తతో సవాలు చేసి సరస్వతి ముగ్గురు మగపిల్లల్ని, ఇద్దరు ఆడపిల్లల్ని సృష్టించింది. సరస్వతి సృష్టించిన మొదటి మనిషి పేరు మల్లెమాల బోసు. స్కూల్లో సైన్స్ టీచరు. సరస్వతి సృష్టించిన రెండోవాడు గూటాలపల్లి ఆనందరావు, అమ్మాయిల కోసం ఎన్ని వేషాలైనా వేయటానికి వెనుదీయక పోవటం అతడి చెడుగుణం. మూడోవాడు సాత్వికరావు, పరమ సాత్వికుడు! బ్యాంకులో పని. సరస్వతి సృష్టించిన రెండో అమ్మాయి రాధ. ఒకరోజు సాత్వికరావు, రాధ రెస్టారెంట్ కెళతారు... అక్కడ... **ఆ తర్వాత...**

**రాధ ఆ టేబిల్ దగ్గరకి వెళ్లి "ఏదది?" అని కోపంగా అడిగింది.**

**"ఎవరి సంగతి మీరు మాట్లాడేది?" అడిగాడు ఆనందరావు.**

**"ఇంకెవరి సంగతి? నీ ప్రియురాలి సంగతి."**

**అతను నవ్వాడు... "నా ప్రియురాలి సంగతి మీకెందుకు?"**

**ఆమెకు కోపం పెరిగిపోయింది. "ఛీ. నీతో మాట్లాడటమే నా బుద్ధి తక్కువ!" అంటూ వెళ్ళిపోయింది.**

**ఈ లోపులో బేరర్ ట్రేలో ఐస్‌క్రీం తెచ్చాడు. అది చూస్తూ ఆనందరావు మండిపడి... "కాఫీ తెమ్మంటే మళ్ళీ ఐస్‌క్రీం తెచ్చావు కదూ?" అన్నాడు.**

**బట్లర్ కోపంతో ట్రే నేల మీద విసిరి కొట్టాడు.**

ఇదంతా చూసి ఇంద్రసతి ఆనందంతో చప్పట్లు కొట్టింది. మొగుడి వైపు ముచ్చటగా చూస్తూ...

"ఇద్దరికీ ఒకే రకమైన డ్రెస్ వేసి అనుకున్న అపార్థాలు అద్భుతంగా సృష్టించారు! సాత్విక్, రాధా విడిపోయారు. చంద్రబోసు, లలితాదేవి దెబ్బలాడుకున్నారు. ఆనందరావు జీవితం అమ్మాయిల చుట్టూ తిరుగుతోంది. ముగ్గురి జీవితాలూ ముదనష్టం చేశాము. దెబ్బతో ఆ రతీ మన్మథుల పొగరు అణిగిపోతుంది" అంది గర్వంగా.

"ఆఁ...అణిగిపోయిందా?... అయితే మనమిక మన లోకానికి పోదామా?" ఆతృతగా అడిగాడు ఇంద్రుడు.

ఇంద్రసతి ముఖంలో నవ్వు మాయమయింది.

"మీ ఆదుర్దా ఏమిటో నాకు తెలుసులెండి. రంభ, ఊర్వశి నాట్యాలని చూడకుండా ఉండలేక పోతున్నారు. అంతేనా?" కోపంగా అడిగింది.

"అయ్యయ్యో! నన్ను అపార్థం చేసుకుంటున్నావు."

"లేకపోతే ఏమిటండీ? ఆ ఆనందరావు అమ్మాయిలతో ఆనందంగా ఉన్నాడు. వాడి జీవితం కూడా భ్రష్టు పట్టించకుండా ఎలా వెళ్తాం?" అన్నది.

✦✦✦

జయలక్ష్మి పుస్తకాలు తీసుకుని బయటకు వచ్చింది.

సీతమ్మ గుమ్మం వరకూ వచ్చి... "జాగ్రత్తమ్మా! రోడ్డు మీద తల వంచుకుని నడువు. అటూ ఇటూ ఎవరి వైపూ చూడకు. రోజులసలే మంచివి కాదు" అంది.

జయలక్ష్మి నవ్వాపుకుని, "నాకు తెలుసులేవే అమ్మా! నేనేం చిన్న పాపాయినా ఏమిటి?" అంది.

టిఫిన్ చేస్తున్న భవానీశంకరం–

"అది నా కూతురే! దానికి నువ్వేమీ నేర్పించనక్కర్లేదు. మన వంశ ప్రతిష్టను దిగజార్చే పని అదెప్పటికీ చేయదు!" అన్నాడు.

"అబ్బా!... మీరిద్దరూ ఇలా వాదులాడుకుంటూ ఉంటే ఇక్కడే నా కాలేజ్ టైమయిపోతుంది!" అంటూ జయలక్ష్మి తల్లి వైపు తిరిగి చేయి ఊపి కాలేజికి బయలుదేరింది.

రోజూ ఈ గొడవ మామూలే. తల్లి అలా చెప్పటంలో అసమంజసమేమీ లేదని ఆమెకు తెలుసు. తమ కుటుంబాలన్నీ అంతే! బీదతనం వల్ల ఎన్ని అవస్థలు పడుతున్నా నీతికీ, నిజాయితీకీ, ఆచార వ్యవహారాలకూ వంశ సాంప్రదాయాలకూ పాటు పడేవాళ్ళే! నాన్న భవానీ శంకరం రైల్వేలో పని చేస్తున్నా రూపాయి లంచం ముట్టడు. అందుకే ఎంతటి సామాన్య స్థితిలో ఉన్నా గౌరవ మర్యాదలకు లోటు లేకుండా బ్రతుకుతున్నారు.

ఇక్కడ మరో ముఖ్యమైన వ్యక్తిని పరిచయం చేయాలి. అతని పేరు జగ్గారావు. అందరు జగ్గూభాయ్ అంటారు.

ఎత్తుగా లావుగా పొడుగ్గా ఉంటాడు. మొదట్లో కొంతకాలం గవర్న మెంట్ ఉద్యోగం చేశాడు గాని, తన ఆకారానికీ, మనస్తత్వానికీ ఆ ఉద్యోగం సరిపోదని త్వరలో తెలుసుకొన్నాడు.


కొంతమంది మొదట్లో చిన్న ఉద్యోగంలో చేరి, ఆ తర్వాత... తమ తెలివితేటలకీ, వ్యాపార ప్రవృత్తికీ అలాంటి చిన్న ఉద్యోగం తగదని గ్రహించి... రియల్ ఎస్టేట్లోనో, ఎల్.ఐ.సి లోనో, మరేదో వ్యాపారం లోనో చేరి క్రమంగా కోటీశ్వరులు అవుతారు. జగ్గు భాయ్ కూడా అంతే. అయితే అతను నమ్ముకున్నది తన తెలివితేటల్ని కాదు. శరీరా కృతిని!

వడ్డీ వ్యాపారం మొదలుపెట్టాడు. అప్పు తీసుకొని తిరిగి ఇవ్వని వాళ్ళతో వ్యవహారం సాగించడం వల్ల మాటల్లో కరుకుతనం, ప్రవర్తనలో కఠినత్వం వచ్చింది. ఆ తర్వాత చిన్న చిన్న రాజకీయాలను నడిపి, పదిమంది కుర్రవాళ్ళని చేరదీసి పోషిస్తూ ఆ ఏరియాలో నాయకుడు అయ్యాడు.

సదరు జగ్గారావు గోపాల్రావుకి స్వయంగా అన్నయ్య. మరోలా చెప్పా లంటే జయలక్ష్మికి పెద్దనాన్న. అన్నదమ్ములు ఇద్దరూ రెండు భిన్న ధృవాలు. గోపాల్రావు సౌమ్యుడు. పాపభీతి ఎక్కువ. ముందే చెప్పినట్టు పైసా లంచం ముట్టడు. జగ్గారావు దానికి పూర్తి ఆపోజిట్టు.

దృక్పథాలు భిన్నమైనా ఇద్దరు చాలా అన్యోన్యంగా ఉంటారు. అన్నిటి కన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే జగ్గుభాయికి జయలక్ష్మి అంటే అమితమైన ప్రేమ. ఎంత ప్రేమ అంటే ఆమె ఏదైనా కోరితే కాదనడు. ఆమెపై ఈగ వాలినా సహించడు... ఆ అమ్మాయి పదో తరగతిలో






ఉండగా ఒక కుర్రాడు ప్రేమలేఖ అందించాడు. ఇంటికి వచ్చి ఆ విషయం పెదనాన్నకి చెప్పింది.

"ఏం చేయమంటావ్ అమ్మా! కాలు తీసేయనా? చెయ్యి తీసేయనా?" అని అడిగాడు.

"కాలు!"అన్నది జయలక్ష్మి అమాయకంగా.

"కాలు మొత్తం తీసేయనా? మోకాలి నుంచీ తీసేయ్యనా?"

"బొటనవేలు!" అంది.

మరుసటి రోజు నుంచీ ఆ కుర్రోడు నెల రోజుల పాటు స్కూలుకి రాలేదు. ఆ తర్వాత కుంటుకుంటూ వచ్చాడు.

మరో విషయం ఏమిటంటే జయలక్ష్మి ఏం అడిగినా అతను కారణాలు అడగడు. కేవలం వివరాలు అడుగుతాడు.

ఉదాహరణకి '...కొండమీద కోతి కావాలి పెదనాన్నా' అంటే, 'ఎందుకు' అని అడగడు. 'ఆడకోతి కావాలా? మగకోతి కావాలా తల్లీ?' అని మాత్రమే అడుగుతాడు.

ఈ వివరాలన్నీ ఇంత విపులంగా చెప్పటం ఎందుకంటే, ఈ కథలోనూ జయలక్ష్మి భవిష్యత్తులోనూ జగ్గారావు పాత్ర ఒక ముఖ్యమైన పార్ట్ పోషిస్తుంది కాబట్టి.

జయలక్ష్మి మంచి అమ్మాయి. ఎదురుగా ఏవైనా ఆటోలూ కార్లూ వస్తే తప్ప ఇంటి దగ్గర వంచిన తల కాలేజి దగ్గరే ఎత్తుతుంది. అలా తాబేల్లా తల దించుకుని నడుస్తుందని... అందరూ ఆమెకి 'కె.పి' అని నిక్ నేమ్ పెట్టారు. కే.పీ అంటే కొత్త పెళ్ళికూతురు.

చదువరీ...తల దించుకొని రోడ్డును చూస్తూ నడిచే వాళ్ళందరూ మంచి అమ్మాయిలనీ, తల ఎత్తుకొని సినిమా పోస్టర్లనీ, ఎదురుగా వచ్చే అబ్బాయిల్నీ చూస్తూ నడిచే అమ్మాయిలందరూ చెడ్డవాళ్ళని చెప్పటం ఇక్కడ ఉద్దేశం కాదు... జయలక్ష్మి ఎవరి విషయాల్లోనూ జోక్యం కలిగించుకోదు. అన్నీ వాళ్ళ నాన్న బుద్ధిలొచ్చాయి. ప్రపంచంలో అందరూ మంచివాళ్ళే అని నమ్ముతుంది. జగ్గుభాయ్‌కి అదొక్కటే కలవరపాటు కలిగిస్తుంది. 'ఈ ప్రపంచంలో ఇంత అమాయకంగా ఎలా బ్రతుకుతావమ్మా!' అంటూ ఉంటాడు.

"నువ్వు ఉన్నావుగా పెదనాన్నా!" అంటుంది ఆ అమ్మాయి నవ్వేసి.

కాలేజ్ బయట నిలబడ్డ గుంపుని చూడగానే ఆమెకు ఆశ్చర్యం కలిగింది.

స్టూడెంట్స్ లోపలకు వెళ్ళకుండా గేట్ బయటే ఎందుకు నిలబడ్డారో అర్థం కాలేదు. లోపల ఏదన్నా షూటింగ్‌కి ఇచ్చారేమో అనుకుంది. కాలేజీ వ్యాపారవీ లాభసాటిగా లేదని ఈ మధ్య అలా ఇస్తున్నారు కూడా.

పెద్ద గేటు వేసేసి, మినీడోర్‌కు అడ్డంగా ఓ యువకుడు కాలు మీద కాలేసుకుని స్టూల్ మీద ఠీవీగా కూర్చుని ఉన్నాడు. చారల టీ–షర్టు, బ్లూ కలర్ ప్యాంట్‌తో చాలా అందంగా కనిపిస్తున్నాడు.


"చూడండి మిస్! తొమ్మిది అవ్వందే ఎవరినీ లోపలికి రానివ్వద్దని ప్రిన్సిపల్‌గారు చెప్పారు. ఇంకో పది నిముషాలు మీరిక్కడే నిలబడక తప్పదు!"

అతను అలా చెప్తూండగా ప్రిన్సిపాల్ కారు వచ్చి ఆగింది.

అతను చటుక్కున లేచి గేటు తెరిచాడు.

కారు లోపలకు వెళ్తూ మళ్ళీ ఆగింది.

ప్రిన్సిపాల్ తల కిటికీలోంచి బయట పెట్టి– "ఏమిటి వీళ్ళంతా... లోపలకు రాకుండా



అక్కడెందుకు నిలబడ్డారు?" అని అడిగింది.

"తొమ్మిదవందే ఎవరినీ లోపలకు రానీయొద్దని వైస్ ప్రిన్సిపాల్ గారు చెప్పారండీ!" తొణక్కుండా జవాబిచ్చాడు.

ఆమె ఇంక మాట్లాడలేదు.


కారు లోపల కెళ్ళిపోయింది.

అప్పుడు చూశాడు ఆనందరావు జయలక్ష్మిని.

"హలో మిస్! మీరు రండి. మీరొక్కరూ లోపలికెళ్ళవచ్చు!" అన్నాడు.

జయలక్ష్మి ఆశ్చర్యపోయింది.

ఆమె లోపలకి నడుస్తోంటే... మిగతా అమ్మాయిలు... "ఏం! తొమ్మిదవందే ఆమెనెలా లోపలికి పంపుతున్నావు?" అని కోపంగా అడిగారు.




"ఆమెను గేటు దగ్గర ఎప్పుడూ ఆపవద్దని ప్రిన్సిపాల్‌గారు చెప్పారు. ఇందాక కారు ఆపి మాట్లాడింది ఈ విషయమే. ఆమె ఎవరనుకున్నారు? హోమ్ మినిస్టర్ గారి బావమరిది అల్లుడి కూతురు!" అన్నాడు.

"మన హోమ్ మినిస్టర్ ముస్లిమ్ కదా?" అన్నది ఓ చిన్నది.

"మన రాష్ట్రం కాదు! మిజోరామ్ హోమ్ మినిస్టరు. ఆయన భార్య ఆంధ్రా. తమ్ముడు హిందూ!" తడువుఁ కోకుండా అన్నాడు.

ఈసారి ఎవరూ మాట్లాడలేదు.

"మిస్!...మీరు వెళ్ళండి!..." అన్నాడు జయలక్ష్మితో.

గేటు దగ్గర అమ్మాయిలతో అతడు ఏం మాట్లాడాడో వినపడని ఆమె, కొంత ఇబ్బంది గానే లోపలకు నడిచింది.


ఆమెతో పాటూ నడుస్తూ... "కొత్తగా ఉద్యోగంలో చేరానండీ. అంటే నాకు చదువు సంధ్యలు లేవని కాదండీ. ఐ.ఏ.ఎస్‌కి ప్రిపేరవుతున్నాను. సెలెక్టయ్యే లోపల బీదతనం వల్ల ఇలా ఇక్కడ..." అంటూ ఉండగా, ఆమె ఆగి...


"నిజం చెప్పండి! నన్ను లోపలకు పంపమని ప్రిన్సిపాల్‌గారు చెప్పారా?" అడిగింది.

అతను ఓ క్షణం ఆగి– "నిజం చెప్పాలంటే... లేదండీ!" అన్నాడు.

"మరి నన్నెందుకు పంపించారు?"

"చూడండి! కొన్నికొన్ని విషయాలు మనం ఎందుకు చేస్తున్నామో మనకే తెలీదండీ. వసంతం రాగానే కోయిల ఎందుకు కూస్తుంది చెప్పండి? శ్రావణమాసంలో వర్షాలు ఎందుకు కురుస్తాయి? బయట అంతమంది అమ్మా యిలు గుమిగూడి ఉన్నారు కదండీ. వాళ్ళందరిలోకీ మీరే ఎందుకని మెరిసి పోయే అందంతో ఉన్నారు? దీనికి సమాధానం ఆ బ్రహ్మ దేవుడే చెప్పాలండీ. ఏమంటారు?"






జయలక్ష్మి చకచకా లోపలకి వెళ్ళిపోబోయింది.

"ఏమండోయ్! సాయంత్రం మీతో కొంచెం మాట్లాడాలి. గేటు దగ్గరే ఉంటాను!" అన్నాడు వెనుక నుంచే. జయలక్ష్మికి చాలా కోపం వచ్చింది.

"మర్యాదగా ఇక్కడి నుంచి వెళతావా? ప్రిన్సిపాల్‌కి రిపోర్ట్ చేయమంటావా?" అంది.

అన్నదే కానీ, సాయంత్రం వరకూ ఆమె మనసు మనసులో లేదు. గేటు నుంచీ క్లాసు రూము వరకూ నడుస్తూ అతనితో మాట్లాడి, తనేమయినా కాని పని చేసిందేమో అన్న గిల్టీ ఫీలింగ్‌తో ఆమె మనసంతా విచలితంగానే ఉంది. కానీ అతని అందమైన రూపం మాత్రం మనసులో ముద్రించుకు పోయింది.

మగాళ్ళంటేనే... ఆమడ దూరంలో ఉండే తను, అతని రూపానికి ఎందుకు ఆకర్షింపబడిందో తెలీటం లేదు.

సాయంత్రం క్లాస్ వదిలాక కాలేజీ గేటు దగ్గర కొచ్చేసరికి ఆమె కళ్ళు అప్రయత్నంగా అతని కోసం వెతికాయి. గేటు దగ్గర పాత వాచ్‌మెన్ కూర్చుని ఉన్నాడు కాస్త నిరాశ, ఆత్రుత కలిసిన స్వరంతో... "రంగయ్యా, ప్రొద్దున్న ఇక్కడ కొత్త వాచ్‌మెన్ ఉండాలి కదా! ఏమయ్యాడు?" అని అడిగింది.

"కొత్త వాచ్‌మెన్ కాదూ, పాడూ కాదమ్మా! నాకు ఉదయం పనుందని మా అబ్బాయిని 'కాసేపు కూర్చోరా' అని చెప్పాను. ఉమెన్స్ కాలేజీ గేటు దగ్గర కూర్చోవటం నామోషీ అని, వాడేమో వాళ్ళ ఫ్రెండెవరినో కూర్చోబెట్టాడట. ఆ కూర్చున్నవాడు కొందర్ని పంపి, కొందర్ని పంపక అంతా ఆగడం చేసి వెళ్ళాడని ప్రిన్సిపాల్‌గారు ఇప్పుడే తిట్టారు!"

జయలక్ష్మి నవ్వుకుంటూ బయటకు నడిచింది. నాలుగడుగులు వేసిందో లేదో...

"గుడ్ ఈవెనింగ్ జయలక్ష్మిగారూ!" అన్న గొంతు వినిపించి ఉలిక్కిపడి తిరిగి చూసింది.

ఆనందరావు ఖరీదైన కారు పక్కనే నిల్చుని చూస్తున్నాడు.

"రండి. మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను మిస్ జయా!" అన్నాడు.

అప్పుడు గానీ అతనే ఉదయం వాచ్‌మెన్‌గా ఉన్న వ్యక్తి అని గుర్తుకు రాలేదు.

కళ్ళు విస్ఫారితం చేసుకుని చూస్తూ...

"మీరా!" అంది ఆశ్చర్యంగా.

"కాదండీ. ఆనందరావు!" అన్నాడు.

ఆమె ఇంకా షాక్ నుంచి తేరుకోలేదు.

అతని ఖరీదయిన డ్రెస్సూ, కారూ చూస్తే మతి పోతోంది.

"నిజం చెప్పాలంటే... నేను పేదవాడినని ప్రొద్దున్న మీకు అబద్ధం చెప్పాను. నేను చాలా డబ్బున్న ఫ్యామిలీకి చెందినవాడిని. ఢిల్లీ లిక్కర్ స్కాములోనూ, డిఫెన్సు డీల్‌లోనూ స్విట్జర్లాండ్ వాళ్ళు 50కోట్ల కమీషన్ ఇచ్చిందెవరికను కున్నారు? మా బాబాయికే. నిజం చెప్పాలంటే ప్రొద్దున్న అలా వాచ్‌మెన్‌గా వచ్చింది కేవలం మీ కోసమే!"

జయలక్ష్మి నమ్మలేనట్లు చూసింది.

"అవునండీ!... సంవత్సరం నుంచీ మీరు రోజూ మా గుడికి వచ్చి పూజలు చేయటం చూస్తూనే ఉన్నాను."

"మీ గుడా?"

"అవునండీ! గుడి... టెంపుల్... మీరు ప్రతి రోజూ వస్తారుగా. ఆ గుడి మా వంశానిదే. కృష్ణదేవరాయలు కట్టించింది!"

"మరి మీరెప్పుడూ అక్కడ కనిపించ లేదే!"

"నేను మీ అజ్ఞాత ప్రేమికుడిని జయగారూ. మీరు కనబడితే నా మనసు అదుపులో ఉంచుకోవటం కష్టమై ఏదేదో మాట్లాడేస్తానేనీ... నా వల్ల మీరు ఆ గుడికి రావటం మానేస్తారేమోననీ భయపడి... మీరు కనిపించగానే గుడి వెనుకే ఉన్న మా ఇంట్లోకి వెళ్ళిపోతున్నాను..."



మనసు జేబులోంచి మేరీగోల్డ్ మిల్క్ చాక్లెట్ బిస్కెట్ తీస్తూ అన్నాడు.

జయలక్ష్మి నమ్మలేనట్లు చూసింది.


"మీరు నా మాటలు నమ్మలేకపోతున్నారని అనుకుంటాను. మీతో ఈ రోజయినా పరిచయం చేసుకోవటానికి ఒక బలమైన కారణం ఉంది జయగారూ!"

జయలక్ష్మి చప్పున స్పృహలోకి వచ్చింది.

అక్కడి నుండి వీలయినంత త్వరగా వెళ్ళిపోవాలని ఉంది ఆమెకు. తనెందుకని అతని మాటలు వింటోంది? తన దారిన తనెందుకు వెళ్ళటంలేదు? తన సహాధ్యాయినులు ఎవరయినా చూస్తే ఎగతాళి పట్టిస్తారన్న భయం క్షణక్షణానికీ పెరిగిపోతోంది.

తలొంచుకుని అతని నుంచి దూరంగా నడవసాగింది. కానీ మనసు మాత్రం నడకకు బ్రేకులు వేయటానికి ప్రయత్నిస్తోంది. అతనూ తన పక్కనే నడవటం చూసేసరికి ఆమెకు భయం మరింత ఎక్కువై పోయింది.

"కారణం చెప్పకూడదనే అనుకున్నాను కానీ, ఇప్పుడు మీరు నన్ను అపార్థం చేసుకోకుండా ఉండాలంటే చెప్పక తప్పదు... నిన్న ప్రొద్దున్నే నాకు క్యాన్సర్ అని మా డాక్టర్ చెప్పాడు జయగారూ! మరో నెలరోజుల కంటే ఎక్కువ బ్రతకనట! అందుకని చనిపోయే లోపల మీతో కొద్ది రోజులయినా కే..వ..లం మాట్లాడుతూ గడిపే అవకాశం కోసం ఇలా చేశాను."




జయలక్ష్మి తక్కున నిలబడి పోయింది.

ఆమె మనసంతా ద్రవించిపోయింది. భారమయిన గుండెతో– "నిజంగానా?!" అంది.

"అవునండీ! ఈ మాత్రమయినా మాట్లాడినందుకు చాలా థ్యాంక్స్! వస్తానండీ..." అని అతను భారంగా అడుగులు వేసుకుంటూ అస్తమిస్తున్న సూర్యుడి వైపు నెమ్మదిగా వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళిన వైపే తడి గుండెతో చూస్తూ ఉండిపోయింది.

మర్నాడు ఆమె ఉదయం గుడికి వెళ్ళేసరికి, ఆమెను చూసి అతను అక్కడి నుంచి దూరంగా వెళ్ళిపోతూ కనిపించాడు.

అతనితో ఒక్కసారి మాట్లాడాలని మనసు ఆక్రోశించి... "ఆనందరావుగారూ!..." అని పిలిచింది. అతను ఆశ్చర్యంగా వెనక్కు తిరిగి చూశాడు.

అతని ముఖంలో ఎక్కడలేని సంతోషం కనబడింది. ఆమె త్వరత్వరగా అడుగులు వేస్తూ అతని దగ్గరకు చేరుకుంది.

"నా మూలంగా దయచేసి మీరు ఆ దేవుడి నుంచీ, మీ గుడి నుంచీ దూరంగా వెళ్ళిపోకండి!" అంది.

"నా దేవత నుంచి దూరంగా వెళ్లాలని నాకు మాత్రం ఉంటుందా చెప్పండి?... కానీ ఇక్కడ మనం మాట్లాడుకోవటం ఎవరయినా చూసి, మీ తెల్లటి జీవితం మీద నల్లటి అభాండాలు వేస్తే నేను భరించలేనండీ..."

"మన మనసుకి మన నిజాయితీయే సాక్షి ఆనందరావుగారూ!" అంది ఆమె దృఢంగా.

"అవునండి! నిజాయితీ బిస్కెట్ లాంటిది. అది ఉంటే ఏ దుర్గంలోకి అయినా ప్రవేశించవచ్చు!"


"ఈ ప్రపంచమే ఒక దుర్గం లాంటిది. మన చుట్టూ మనకు తెలియకుండానే అందులో ఎంతోమంది శత్రువులు ఉంటారు!"

"మనం ఏ తప్పు చేయనప్పుడు శత్రువులు మనని ఏమి చేయలేరు!"

"తప్పుకీ ఒప్పుకీ తేడా ఒక్క అక్షరమే రావుగారూ!"

"కానీ మనం చేస్తున్న పని తప్పు అనుకుంటే అందులో ఆనందం దొరకదు లక్ష్మీ. చేసే ప్రతి పనిని ప్రతివాడూ ఒప్పు అనుకుంటాడే తప్ప తప్పు అనుకోడు."

**(సశేషం)**






**తమాషా ఏమిటంటే హాస్యానికి ఆలంబనం అయ్యే వాటిలో 'మూర్ఖత్వం' అనే 'తెలివిమాలినతనం' కూడా స్థానం సంపాదించేసుకుంది!**

**ఏప్రిల్-1, 'ఏప్రిల్ ఫూల్స్ డే'గా ప్రపంచ వ్యాప్తంగా ప్రాక్టికల్ జోక్స్‌తో, ఎదుటి వారిని మూర్ఖత్వంలో పడేసి నవ్వుకోడంలో - ఒక ప్రత్యేక విశిష్ట దినమై కూర్చుంది.**

ఏప్రిల్ ఒకటిని - 'ఫూల్స్‌డే'గా ఎందుకు పరిగణిస్తారనడానికి అనేకానేక కథలు చెబుతారుగానీ, అసలీ వేడుక ఫ్రాన్స్‌లో మొదలైందిట!

మధ్యయుగాలలో నిజానికి మార్చి'25 అనేక యూరోపియన్ నగరాలలో-నూతన సంవత్సరంగా పరిగణించేవారుట. (మనకి నిజానికి ఆ రోజుకి అటూఇటూగానే ఉగాది తెలుగు సంవత్సరాది) మార్చి 25 ఆ సంవత్సరాది వేడుకలు ఒకటి ఏప్రిల్ పండుగ సెలవు రోజుగా ముగుస్తూండేదిట.

అయితే జనవరి 1 నూతన సంవత్సరంగా పరిగణించబడడంతో... ఆ పాత పద్ధతిని పాటించేవారు 'మూర్ఖులుగా', వారి సెలవు రోజు ఏప్రిల్ 1 'ఫూల్స్ డేగా' (అప) హాస్యం చేయబడేదిట!... 16వ శతాబ్దం మధ్యలోనే జనవరి 1 నూతన సంవత్సరంగా ఫ్రాన్స్‌లో కూడా ప్రవేశించిందిట. 1564 నుండే అధికారికంగా ఫ్రాన్స్‌లో జనవరి 1 నూతన సంవత్సరంగా స్థిరపడిందిట. గ్రేట్ బ్రిటన్‌లో కూడా క్యాలెండర్ మొదటిరోజు జనవరి1గా గుర్తింపబడ్డాకే ఏప్రిల్ 1 'ఫూల్స్ డే' అనే సంప్రదాయం పరివ్యాపించిందిట.

'ఊరందరిదీ ఒక దారి... ఉలిపి కట్టెది ఇంకొక దారి' అని మనకు సామెత. పద్ధతికి భిన్నంగా ప్రవర్తించేవాడు చాలామంది దృష్టిలో తెలివిమాలినవాడు, మూర్ఖుడు క్రిందే జమ మరి!


కార్టూన్లు, జోక్‌లలో ఈ 'మూర్ఖత్వం' మీదనే బోలెడు హాస్యం పండుతూంటుంది.

సర్దార్జీ జోక్‌లు, వెర్రి వెంగళప్ప హాస్యం ఈ తెలివి మాలినతనం మీద-తెప్పలుగా పుట్టికొచ్చిన హాస్యమే!

ఎదుటివారిని నమ్మించి, బోల్తా కొట్టించి నవ్వుకోవడం అనేది-ఏప్రిల్ ఒకటిన వాచాగతంగా, చేష్టాగతంగా ఎప్పటి నుంచో వస్తున్నదే. పొద్దున్నే లేవగానే ఎదుటివారిని... 'అదిగో బల్లి' అని వారు కంగారుగా అటు చూడగానే 'ఏప్రిల్ ఫూల్' అని చప్పట్లు కొట్టడం దగ్గర్నుంచి, పత్రికలలో, ప్రసారమాధ్యమాల్లో 'సంచలన వార్త' అంటూ ఏదో ప్రకటించి, ఆ తరువాత 'అబ్బే ఉత్తదే! అదేం లేదు! ఏప్రిల్ ఫూల్' అని వెల్లడించడం వరకూ హాస్యంగా బోలెడు చెలామణి అవుతూనే వుంటాయి.

1857లో 'సింహాలకు స్నానం చేయించడం చూడండి! రండి" అని టిక్కెట్లు పెట్టి మరీ లండన్‌లో టవర్‌కు జనాలను ఆహ్వానించారట! ఆ 1857 బుధవారం ఏప్రిల్ ఒకటిన పిచ్చి జనం లండన్ టవర్ వైట్‌గేట్ దగ్గరకు పరుగులు తీశారట.

నిజానికి అలాంటి కార్యక్రమం ఏదీ జరగలేదు. అదొక ప్రాక్టికల్ జోక్! ఏప్రిల్ ఫూల్ చేయడమే. (ఆ టిక్కెట్టు మాత్రం దాచుకున్నారట! చూడండి)


TOWER OF LONDON

Please to Admit the Bearer and Friend,

TO VIEW THE

ANNUAL CEREMONY

OF WASHING THE LIONS,


On WEDNESDAY, APRIL 1st., 1857.

N.B. It is requested that no Gratuity will be given to the Attendants

*** Visitors admitted only at the White Gate.

No. Percy B. Greville.

ఏప్రిల్ ఒకటిన 2011లో బి.బి.సి. బిగెబెన్ క్లాక్‌టవర్‌లో టైం డిజిటల్‌గా మార్చబడుతోందనీ, మొట్టమొదటిగా దానిని చూడడానికి వచ్చినవారికి అంతకుముందు గడియారంలోని పెద్ద ముల్లు, చిన్నముల్లు జ్ఞాపికగా బహుమతి యిస్తామని ప్రకటించి... జనాల్ని నవ్వులపాలు చేసింది. బిగ్‌బెన్ గడియారం




ఇప్పటికీ అలానే వుంది.

మనదేశంలో కూడా జనవరి 1నే నూతన సంవత్సరం వేడుకలు చేసుకుంటున్నాం! కానీ మన తెలుగు సంప్రదాయం మటుకు క్రిందటి నెల 30న వచ్చిన విశ్వావసు నామ సంవత్సరమే మనకు తెలుగు సంవత్సరాది.

ఉగాదియే మనకు కొత్త సంవత్సరం అంటే మనల్ని మూర్ఖులుగా భావించేవారు మనలోనే తయారవుతున్నారు. దీనిని కూడా ఆధిక్య కులాల భావజాలంగా చూసేవారు తయారవుతున్నారంటే – నవ్వి ఊరుకోవాల్సిందే మరి!

పాపం! నిజానికి సర్దార్జీలు చాలా సంస్కారవంతులు. పంజాబ్‌లో ఒక్క అడుక్కునే సిక్కు బిచ్చగాడయినా కనబడడు. పంజాబే కాదు దేశంలో ఎక్కడయినా సరే... కానీ వారిమీద వున్నన్ని జోక్‌లు, వారిని తెలివిమాలినవారిగా, ఫూల్స్‌గా చిత్రించే జోక్స్ బోలెడు వున్నాయి. వాళ్ళు నిజంగా వాటిని చాలా స్పోర్టివ్‌గా తీసుకుంటున్నారు కనుకనే శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తున్నాయి.

వెంగళప్ప పేరుతో తెలుగులోనూ వెర్రి వెంగళప్ప జోక్స్ బోలెడున్నాయి. అవన్నీ కూడా మూర్ఖత్వానికీ, తెలివిమాలినతనానికీ అంటే 'ఫూల్స్' అన్న దానిని ఫుల్‌ఫిల్ చేసే హాస్యం అన్నమాటే! సరే! మనకు హాస్యానందం ముఖ్యం కాబట్టి... అలాంటి మూర్ఖత్వం సంబంధించిన నవ్వులు కొన్ని వాచవిగా చదివి నవ్వుకుందాం.




వెంగళప్ప పేరునే మన తెలుగులోనే సరదాగా కొన్ని మునుపు మీకు తెలిసినవే అయినా ఏప్రిల్ 1 సంచిక కాబట్టి నవ్వేసుకోండి అంతే!

**"నీ** మీద నుంచి రైలు పోతే ఏమవుతుందిరా!"

"ఏమీ కాదు! అంతకంటే పెద్దది విమానం పోతేనే ఏం కాలేదు నాకు!"

✦✦✦


**"నా**కు అర్జెంటుగా పదివేలు కావాలి ఇస్తావా? రేపు సాయంత్రంలోగా ఇచ్చేస్తాను."

"ఇప్పుడు నా వద్ద లేవు. రేపు అయితే ఇవ్వగలను!"

"రేపు మాత్రం ఎలా ఇవ్వగలవు?"

"నువ్వు ఇచ్చేస్తానన్నావు కదా!"

✦✦✦




**"నీ** కొడుకు ఎప్పుడూ వేలు చప్పరిస్తుండేవాడు. ఆ అలవాటు తగ్గిందా?"

"తగ్గింది. ఇప్పుడు పెట్టుకోవడం లేదు!"

"ఎలా మాన్పించావురా!"

"వాడికి బాగా వదులుగా వుండే లాగులు కుట్టించాను... వాడికి ఆ నిక్కరు పైకి లాక్కోవడంతోనే సరిపోతోంది. ఇంక వేలేం చప్పరిస్తాడు!"

✦✦✦

**"ల**తా! నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను!"

"కానీ నేను నీకన్నా ఓ ఏడాది పెద్దదాన్ని!"

"మరేం పర్లేదు. అలాగయితే వచ్చే ఏడాది చేసుకుంటానులే!"

✦✦✦

**"మీ** ఆయన అస్తమానం చిత్తం చిత్తం అంటూంటాడు... ఆ ఊతపదం మాన్పించలేవా?"

"మూర్ఖుని చిత్తం మార్చలేము అన్నారు కదండీ!"

✦✦✦

**వెం**గళప్ప ఒంటరిగా నడుస్తుంటే పైనుంచి ఓ పావురం నెత్తిమీద రెట్టవేసి పోయిందట!

వెంగళప్పకు అప్పుడే ఓ ఆవు కనబడింది.

"నయం! ఆవులకు ఎగరడం రాకపోవడం మంచిదైంది" అనుకున్నాట్ట.

✦✦✦

మూర్ఖత్వం హాస్య హేతువు అయితే కావచ్చు కానీ ఎదుటివారిని అపహాస్యం చేసి నవ్వుకోవడం మాత్రం సుగుణం కాదు సుమా!

# చిదంబర రహస్యం!

దినవహి సత్యవతి
9790752180



**సాయంత్రం ఆరుగంటలైంది. పార్కంతా సందడిగా ఉంది. ఉత్తరాయణ పర్వదినాలు కావటంతో వాతావరణం ఆహ్లాద కరంగా ఉంది.**

**యథాప్రకారం పార్కులో ఉన్న పెద్ద చెట్టు నీడన పిచ్చాపాటీకి చేరుకున్నారు ఐదుగురిలో నలుగురు అప్పటికే.**

**ఇంకో వ్యక్తి రావాల్సి ఉంది...**

✦✦✦

గత ఏడాది ఇవే రోజుల్లో ఇక్కడే యాదృచ్ఛికంగా కలుసుకున్నారు ఐదుగురూ. మాటా మాటా కలిసి మంచి స్నేహానికి పునాదిపడింది. నాటి నుండీ నేటి వరకూ ప్రతీ ఆదివారం తప్పనిసరిగా కలుసు కుంటూనే ఉన్నారు కష్టసుఖాలు కలబోసుకుంటూనే ఉన్నారు.

ఏడాది పుట్టినరోజు జరుపుకున్నవారి గాఢమైన స్నేహంలో వాద నలూ, వివాదాలూ, పరస్పర విమర్శలూ వంటి చిన్న చిన్న అవరోధా లన్నీ విజయవంతంగా దాటారు.

'ఏమండీ' 'సార్' 'మీరు'...తో మొదలైన సంబోధనలు... ఏరా... ఒరేయ్...నువ్వూ దాకా చేరుకుని ఒకరిపై ఒకరు ఛలోక్తులు విసురుకునే దాకా వచ్చాయి... వారే వైకుంఠం, తిరుపతి, కైలాసం, చిదంబరం, పరంధామం.

పార్కులో తరచూ ఈ ఐదుగురినీ చూస్తున్న కుర్రకారు, వీరికి 'పంచ పాండవులని' ముద్దు పేరు కూడా పెట్టారు.

"ఇంకా నయం మనం ఐదుగురం కాబట్టీ సరిపోయింది. అదే నలుగురయ్యుంటే దుష్ట, చతుష్టయం అని పిలిచేవారేమో! బ్రతికి పోయాం సుమీ" తమకి పేరు పెట్టారని తెలిసి నవ్వుకున్నారు.

✦✦✦

"ఇవాళ ఇంకా వైకుంఠం రాలేదేం చెప్మా?" తిరుపతి సందేహం.

"బహుశా ఉప్మా చేస్తున్నాడేమో ఇంట్లో!" ఫక్కున నవ్వాడు కైలాసం.

"అదిగో మాటల్లోనే వస్తున్నాడు!" గేటు వైపు చూసి అన్నాడు పరంధామం.

అస్సూ ఉస్సూ అనుకుంటూ నిదానంగా వస్తున్న స్నేహితుడిని చూసి–

"ఏమైందయ్యా వైకుంఠం! ఏమిటలా నొప్పులు పడుతున్నావూ కొంప దీసి అదిగానీ కాదు కదా?" నవ్వాడు తిరుపతి.

"అదంటే..." పరంధామం సందేహం.

"అదేనయ్యా ఈ వయసులో అదిగాక ఇంకేమొస్తుందీ?"

"ఆహా అంత తెలిసుంటే చెప్పవయ్యా! ఇంతకీ మన వైకుంఠానికి ఏమొచ్చిందో?" పరంధామం.


"నువ్వనుకునేది కాదుగానీ ఇప్పుడు నా నడుముకి వచ్చింది రోగం. ఒకటే నొప్పంటే నమ్మండి!" వైకుంఠం బాధ.

"నడుం నెప్పి అంతగా బాధిస్తుందా చోద్యం కాకపోతే?" ముక్కున వేలేసుకున్నాడు తిరుపతి.

ఒకసారితన్ని ఎగాదిగా చూసి "అవునులే నీలాంటి శిల్పాశెట్టి నడుమున్నోళ్ళకి ఏం తెలుస్తుందీ నా బాధ?" అక్కసు వెళ్ళబోసాడు వైకుంఠం.

"నిజమే పాపం! వైకుంఠంగారి నడుము చూడు ఆయనెవరో... సమయానికి పేరు గుర్తురావటం లేదు... ఈ మధ్యనే పోయారు.. చాలామంచి నటులు కూడా...ఆయనలా లేదూ?" పరంధామం.

"ఇదిగో ఆయన్నేమీ అనకండీ అసలే మా ఊరాయన!" కైలాసం అభ్యర్థన.




"సర్లే అననుగానీ ఏమయ్యా వైకుంఠం ఇంట్లో పనెక్కువైనట్టుంది అవునా?" తిరుపతి ఆరా.

"బాగా చెప్పావయ్యా ఇప్పుడే కూతురికీ... అల్లుడికీ ఉప్మా చేసిచ్చి వస్తున్నాను!"

"అదిగో నే చెప్పలా" కైలాసం గొంతులో విజయగర్వం.

"నువ్వు చేయడమేమిటయ్యా?... వేరెవరూ లేరూ?" తిరుపతి సందేహం మళ్ళీ.

"హూ... కడుపు చించుకుంటే కాలిమీద పడుతుందనీ...ఇన్నాళ్ళూ మీ దగ్గర చెప్పని విషయం ఒకటుంది!"

"ఎవరికాలి మీదా?!..." తన జోకుకి తనే

విరగబడి నవ్వాడు పరంధామం.

స్నేహితుల పరాచికాలన్నీ నవ్వుతూ చూస్తున్నాడు మితభాషి చిదంబరం.

"అబ్బ! ఉండవయ్యా నీ కుళ్ళు జోకులూ నువ్వూను..." కైలాసం కసిరాడు.

"ఉండండయ్యా కాసేపు సేదదీరనీండి.... అప్పుడు బుర్ర కాస్త పని చేస్తుంది" విసుక్కున్నాడు వైకుంఠం.

"అది ఉన్నవాళ్ళకయ్యా నీకు ఆ సమస్య లేదులే కానీ సస్పెన్స్‌తో చంపక చెప్పవయ్యా!" మళ్ళీ కైలాసమే జోకాడు.

"ఆరునెల్లల క్రితం అమ్మాయి పెళ్ళి చేసి... అల్లుడ్ని ఇల్లరికం తెచ్చుకున్నానని తెలుసుగా!"

"ఆ తెలియకేం మేమంతా వచ్చాంగా పెళ్ళికి. అదృష్టవంతుడివి." ముక్త కంఠంతో అన్నారు.

"మండినట్టే ఉంది నా అదృష్టం. నా కూతురికి మొగుడై వచ్చి, వటుదింతై అంతై అంతంతై... అన్నట్లు నాకు మొగుడై కూర్చున్నాడు అల్లుడు!" నుదురు కొట్టుకున్నాడు.

"అబ్బో అబ్బో అంత ఘనత సాధించి ఇంకా ఏడుస్తావెందుకయ్యా?" పరంధామం పొగడ్త.

"గొప్ప పనా?" తెల్లబోయాడు వైకుంఠం.

"మరి కాకా! అల్లుడు మొగుడయ్యే అదృష్టం ఎంతమందికి పడుతుందీ... ఏమంటారు?"

"మరే మరే అక్షరాలా నిజం. అభినందనలు మిత్రమా!" వైకుంఠం చేతులు పట్టి కుదిపేసారు మిత్రబృందం.

ఆ కదలికకి ఒళ్ళంతా ఊగి అందులో భాగమైన నడుము కలుక్కుమని "అమ్మోయ్!" కేక పెట్టాడు వైకుంఠం.

మిత్రుడి బాధ చూసి చెప్పొద్దూ మిగిలిన బృందానికి మనసు కలుక్కుమంది.

"ఇంతకీ మీ అల్లుడు ఏం చేసాడేంటి?" తిరుపతి సానుభూతి.

"మా ఆవిడ పోయాక, ఒక్కగానొక్క కూతురని గారంగా పెంచాను. దాంతో అమ్మాయికి పనీపాటా ఏమీ రాలేదు. పెళ్ళై అమ్మాయి దూరంగా వెళితే ఉండలేననిపించి ఏరీ కోరీ పనీపాటలు తెలిసిన బీద కుర్రాణ్ణి అల్లుడ్ని ఇల్లరికం తెచ్చుకున్నానా... పెళ్ళైన కొంతకాలం బాగానే ఉన్నాడు. ఈ మధ్యనే తిక్కలెక్కువై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. అంతే కాదు ఇప్పటిదాకా మాకు చేసిపెట్టిన వాడు ఇప్పుడు నాచేత చేయిస్తున్నాడు. ఏదన్నా అంటే అమ్మాయి బాధపడుతుందని నోరుమూసుకుని భరిస్తున్నాను. పని కొంచమైనా ఈ వయసులో



చేసేటప్పటికి ఇదిగో నడుం నెప్పి పట్టుకుంది. ఎన్ని మందులు వాడినా మాత్రలు మింగినా తగ్గటమే లేదు. ఇవాళ మరీ ఎక్కువగా ఉంది. ఇక్కడికి రాలేనేమో అనుకున్నాగానీ... మళ్ళీ వారానికొక్కసారి దొరికే మనశ్శాంతి వదులు కోవటం ఇష్టంలేక నెమ్మదిగా వచ్చాను." గుక్కతిప్పుకోకుండా చెప్పాడు వైకుంఠం.

"నీ బాధకి నా దగ్గర మందు ఉందయ్యా వైకుంఠం!" చిదంబరం నోరువిప్పాడు.

"అందరూ కొంచం పక్కకి జరగండి, నువ్వు వద్దులేవయ్యా వైకుంఠం!" తిరుపతి కిందకి వంగి ఏదో వెతకటం మొదలెట్టాడు.

"ఏం పోయిందయ్యా ఇంతలో?..." పరం ధామం విసుక్కున్నాడు.

"అబ్బ పోయిందని కాదయ్యా... ఏదైనా దొరుకుతుందేమోనని వెతుకుతున్నాను!"


"మట్టిలో ఏం దొరుకుతుందీ నీ పిచ్చి గానీ"

"ముత్యాలు!... మన చిదంబరం ఇక్కడకి వచ్చిన ఇంతసేపటికి నోరు తెరిచాడు కదా నోట్లోంచి ముత్యాలేమైనా రాలాయేమో మీ కంటే ముందే దొరకబుచ్చుకుందామని!"

"అబ్బ! చంపావు పో! కానీ థ్యాంక్స్ పొగిడి నందుకు. నీకు ఆ మందు కావాలంటే... మా ఇంటికి రావాలి!" చిదంబరం ఉవాచ.

"నా బాధ చూస్తున్నావు కదా రాలేనయ్యా! నువ్వే తెచ్చిపెట్టి పుణ్యం కట్టుకో!"

"లాభం లేదు అది ఒకరు తెచ్చేది కాదు... నువ్వే స్వయంగా వెళ్ళి తీసుకోవాలి!"




"కనీసం ఆ మందు పేరైనా చెప్పు. ఎక్కడైనా దొరుకుతుందేమో ప్రయత్నిస్తాను." అన్నాడు వైకుంఠం.

"అదొక రహస్యమైన మందు. అది కావా లంటే అక్కడికి వెళ్ళాల్సిందే!"

"అంతేనంటావా? అది తీసుకుంటే తగ్గు తుందంటావా?..." వైకుంఠం సందేహం.


"నూటికి నూరుపాళ్ళు!"

"సరే వస్తాలే...ఎప్పుడు రమ్మంటావు?"

"వచ్చే శనివారం సాయంత్రం రా!... రద్దీ తక్కువగా ఉంటుంది"

"రద్దీనా?"

"వచ్చాక నీకే తెలుస్తుందిగా!" అన్నాడు చిదంబరం.




ఆ రోజు కబుర్లు ముగించి ఇళ్ళకు వెళ్ళారు పంచపాండవులు.

✦✦✦

అనుకున్న ప్రకారం, శనివారం సాయంత్రం నాలుగింటికల్లా చిదంబరం రమ్మన్న చోటికి చేరుకున్నాడు వైకుంఠం. అప్పటికే చిదంబరం అక్కడ నిలబడి ఉన్నాడు.

మిత్రుడు ఎవరో వైద్యుని వద్దకు తీసుకెళతా డేమో అనుకుంటే అక్కడ అలాంటి సూచన లేమీ కనబడలేదు. కానీ కొంచం దూరంలో ఆటోస్టాండు ఉంది. అంతగా జనం లేని చోట అన్ని ఆటోలెందుకో అర్థంకాక అదే అడిగాడు మిత్రుణ్ణి.

"చెప్పాను కదా!... శనివారం రద్దీ తక్కువుం టుందనీ..."

"సర్సరే గానీ... ఇదేమిటయ్యా ఇక్కడికి రమ్మన్నావు? ఏదో వైద్యం అన్నావు?... డాక్టర్ దగ్గరికి వెళ్ళడం లేదా?"

"అదిగో అటు చూడు!"

చిదంబరం వేలు పెట్టి చూపించిన చోట ఒక బోర్డు వేలాడుతోంది..."మీరు నడుము నెప్పితో బాధ పడుతున్నారా? అయితే ఇటు రండి. మా దగ్గర మీ నొప్పికి మంచి మందు ఉంది. మీరు పైసా ఖర్చు పెట్టక్కరలేదు ఖర్చు లన్నీ మావే. ఇప్పుడే కాదు మీకు భవిష్యత్తులో ఎప్పుడు నడుం నెప్పి వచ్చినా మీరు రావచ్చు వైద్యం చేయించుకుని వెళ్ళొచ్చు!"

"ఏడ్చినట్లె ఉంది ఇందుకా నన్ను రమ్మ

న్నావు?... అయినా ఇదేం బోర్డూ...వాడేం డాక్టరూ?పైగా ఉచితమట నమ్మొచ్చంటావా?" అనుమానంగా అడిగాడు.

"చెప్పానుగా నూటికి నూరుశాతం నమ్మకమైన వైద్యం!"

"అదికాదయ్యా ఎప్పుడు నొప్పొచ్చినా రావచ్చంటున్నాడు మళ్ళీ వచ్చేటట్లైతే వీడేం వైద్యం చేసినట్లూ అని!"

"నీకు తెలుసా? నాకు నడుం నెప్పొచ్చినప్పుడల్లా అక్కడికే వెళతాను. ఠపీమని తగ్గిపోతుంది. మళ్ళీ వస్తే మళ్ళీ వెళతాను!"

"ఏమిటేమిటీ? నీకు నడుం నొప్పా?... నాకంటే ఇంట్లో చాకిరీ మరి నీకేం పనయ్యా?"

"ఏదో... ఈ వయసులో వచ్చే నొప్పులన్నీ, అందరికీ, నీకు మల్లే పైకి చెప్పుకునేవే ఉండవయ్యా! చెల్లెమ్మ లేదుగా నీకు చెప్పినా అర్థం కాదులే గానీ అనుమానించక పదవయ్యా!"

ఇద్దరూ ఆటో పిలిచి ఎక్కారు.

ఆటో కదిలింది. అదొక మట్టి రోడ్డు.


ఆటోలో డాన్స్ చేసారిద్దరూ.

ఆటోలో చివరికంటా వెళ్ళాక ఒక దేవాలయం కనిపించింది. ఎలాగూ అంతదూరం వెళ్ళాము కదాని దైవదర్శనం చేసుకున్నాడు వైకుంఠం.

మళ్ళీ ఆటో ఎక్కి... డాన్స్ చేసుకుంటూ... బయలుదేరిన చోటుకే వచ్చారు.

"ఏంటయ్యా! ఏదో వైద్యం అన్నావు?... రహస్యమైన మందన్నావూ... ఏదీ?"

"చెప్తాగానీ ఒకసారి కిందకి చూడు నీ పర్సులోంచి ఐదు వందల రూపాయల నోటు పడినట్లుంది?"




"అమ్మో! అవునా?" నడుం నెప్పి కదా వంగలేనేమో అని కూడా ఆలోచించకుండా గబుక్కున వంగి క్రింద పడిన నోటు తీసాడు.

అప్పుడు గుర్తొచ్చింది తన దగ్గర అసలు 500 నోటే లేదని.

"ఇది నాది కాదు" అన్నాడు.

"నాకు తెలుసు అది నాది!" గబుక్కున చేజిక్కించుకున్నాడు చిదంబరం.

"నీదా! ఏమిటయ్యా ఈ గోలంతా? అయోమయంగా బుర్ర గోక్కున్నాడు వైకుంఠం.

"అలా ఊరికే గోకకు ఉన్న నాలుగు వెంట్రుకలూ రాలిపోగలవు. అద్సరే గానీ నీకు నడుం నెప్పి కదా ఎలా వంగావు?"

ఆశ్చర్యపోయాడు. 'అవును ఎలా వంగాను?' అనుకుని మళ్ళీ వంగాడు చిత్రం నడుం నొప్పి రాలేదు.

"అరే! చిత్రం!! విచిత్రం... పోయింది పోయింది నా నడుం నెప్పి తగ్గిపోయింది!" సంతోషంతో గెంతులు వేసాడు.


"నే చెప్పానా?" అన్నాడు చిదంబరం.

"అబ్బ ఎంత ఆనందంగా ఉందో చెప్పలేను... నీకు పుణ్యం ఉంటుంది కానీ ఆ రహస్యమైన మందు పేరేమిటో ఇకనైనా చెప్పవయ్యా చిదంబరం!'' బ్రతిమిలాడాడు వైకుంఠం.

"అదిగో అక్కడున్న బోర్డుని మళ్ళీ, పైనుంచి క్రింద దాకా, ఒక్క అక్షరం కూడా విడవకుండా చదివితే, ఇప్పటిదాకా ఏ మందులవల్లా కానిది, ఇట్నించటు వెళ్ళిరాగానే నీ నడుం నొప్పి ఠక్కున మాయం చేసిన ఆ మందు రహస్యం నే చెప్పకుండానే నీకు తెలుస్తుంది!" గంభీరంగా అన్నాడు చిదంబరం.

మిత్రుడు మాటలకి అయోమయంగా చూసి, అక్కడ వ్రాసున్న బోర్డుని మళ్ళీ ఒకసారి క్షుణ్ణంగా, ప్రత్యేకంగా క్రింద చిన్న అక్షరాలలో వ్రాసున్నది... 'ఇది సర్కారు వారి రోడ్డు. మీ ఆరోగ్యమే మా మహాభాగ్యం' ... అని చదవగానే... బుర్రలో ట్యూబ్ లైట్ వెలిగి...

"ఓహో..ఓహ్హో..ఓహ్హో.. హో....హో!! అదా చిదంబర రహస్యం!" పొట్ట పట్టుకుని పగలబడి నవ్వాడు వైకుంఠం!






మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని
పరిచయం చేస్తున్న శీర్షిక! 13

## బొమ్మన్

**'బొమ్మన్'** పేరుతో కార్టూన్లు గీసే ఈయన పూర్తి పేరు- **గారోజు బ్రహ్మం.** పశ్చిమ గోదావరి జిల్లా గుండుగొలనులో జన్మించిన బొమ్మన్ గారు ఎమ్.ఎ., బి.ఈడి చేశారు.

బొమ్మన్‌గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బాలల సంక్షేమము, సంస్కరణల సర్వీసులు మరియు వీధి బాలల సంక్షేమ శాఖలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి, తదుపరి డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ అధికారి గ్రేడ్ 1గా పనిచేసి, ఏలూరులో 2018లో పదవీ విరమణ చేసారు.

1977 సంవత్సరంలోఅనామిక మాసపత్రికలో మొదటి కార్టూను అచ్చయ్యింది. అప్పట్లో ఆంధ్రసచిత్ర వారపత్రిక, ఆంధ్రజ్యోతి, స్వాతి వార, మాస పత్రికలు, బాలరంజని, ఆంధ్రప్రభ, ప్రియదత్త, స్నేహ, ప్రభవ, అక్షర దీక్ష మొదలైన పత్రికల్లో... నేడు హాస్యానందం, మల్లెతీగ పత్రికల్లో కార్టూన్లు, కథలకు చిత్రాలు గీసారు, గీస్తున్నారు.


ఇప్పటిదాకా సుమారు 10,000 కార్టూన్లు గీసిన బొమ్మన్‌గారు అనేక కార్టూన్ల పోటీల్లో బహుమతులు గెలుచుకున్నారు.


తెలంగాణా అసోసియేషన్ ఆఫ్ సౌతాఫ్రికా+ జయహో భారతీయం వారు ఉగాది పురస్కారంగా **'తెలుగురత్న'** బిరుదు. గిడుగు జయంతి వేడుకలు సందర్భంగా 29-8-2024 న గిడుగు రామమూర్తి ఫౌండేషన్ వారిచే **'గిడుగు జాతీయ కళా రంగ పురస్కారం'** ప్రదానం.

బాపు-రమణ-బాలు కళాపీఠం, గుంటూరు వారిచే **'బాపు బెస్ట్ కార్టూనిస్ట్'** అవార్డు ప్రదానం.

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో (1986) 'కనకం', స్వాతి సపరివార పత్రికలో(1988) 'డిపార్టుమెంటల్ కార్టూన్లు', స్వాతి సపరివార పత్రిక (1989) 'సప్తవ్యసనాలు'శీర్షికలు నిర్వహించారు. ప్రస్తుతం హాస్యానందంలో 'భలే బాస్', 'రిటైర్డ్ లైఫ్', మల్లెతీగ పత్రికలో 'తెలుగు భాషా వైభవం', 'పర్యావరణం-ప్రజాహితం' నిర్వహిస్తున్నారు.


తమ 67వ యేట కూడా యువ కార్టూనిస్టులతో పోటీపడుతూ, తన ఉనికిని చాటుతున్న శ్రీ బొమ్మన్‌గారికి ఆ పరమేశ్వరుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని హాస్యానందం కోరుకుంటోంది.













కథలో సరుకుత్తేదు
ఏం జూసి సెలక్టు
చెయ్యామంటావ్?..
ఇదో
ఇది జూసి.
ఎడిటర్






నా తప్పేమీ లేదు టీచర్.
ఆ లెక్క చేసింది
మా డాడీ!


మీ ఓట్లు నాకే!...
కాదంటూరా?


మొన్న మీ విజయోత్సవ సభలో – మిమ్మల్ని గెలిపించిన ఓటర్లకు ఎన్నికోట్లిచ్చినా ఋణం తీర్చుకోలేనన్నారుగా. ఆ కోట్లులోంచి తనకో పదిలక్షలిచ్చి ఋణం తీర్చుకోమంటున్నాడీ ఓటరు!


గజమాల వేయించుకొని వస్తే –
గజగజా వణికి పోతాననుకున్నారా??
లోనకెళ్ళి టీ కాచి పట్రండి!


ఏఁవిటేఁవిటే!..మిమ్మల్ని తిట్టాలంటే
వాయిదాల్లో తిట్టాలా?! మొత్తానికి
కోర్టుబుద్ధులు పోనిచ్చుకున్నారుగాదు!


మళ్ళీ పార్టీకెళ్ళారు కదూ?..

# Reverse Gear
# వెనక్కి వెళ్ళే కథలు

గంగాధర్ వడ్లమన్నాటి- 9908445969

## ఊహా మహల్స్...

**"ఏంటి లలితా! నీ మొహం ఇవాళ కాకరపువ్వొత్తిలా వెలిగిపోతోంది... ఏమిటి సంగతి! కొంపతీసి ఇవాళ నీ పెళ్ళి రోజు కాదు కదా!..." నవ్వుతూ అడిగింది పక్కింటి గిరిజ**

**"లేదు గిరిజా! ఇవాళ నా పెళ్ళిరోజూ కాదూ ఏమీ కాదు!!" లలిత సిగ్గుపడుతూ అంది.**

"అది చెప్పడానికెందుకంత సిగ్గు. పోనీ ఇంకేదైనా ఉంటే నాతో చెప్పు... మనం గత ఐదు సంవత్సరాల నుండి ఇక్కడే పక్క పక్క ఇళ్ళలో ఉంటున్నాం...పైగా నువ్వు, నేను మంచి ఫ్రెండ్స్ కూడానూ. ఏదైనా నాతో ఫ్రీగా చెప్పు పర్వాలేదు. నిజంగా సిగ్గుపడేదే అయితే, నేనూ విని సిగ్గుపడతాను!" చెప్పింది గిరిజ.




"ఏమీ లేదు! నా మనసు మళ్ళీ వెనక్కి వెళ్ళి పోవాలంటోంది!" సిగ్గు మోతాదు పెంచి మరీ చెప్పింది లలిత

"అర్థం కాలేదు!" బర బరా బుర్ర గోక్కుంది గిరిజ.

"మరేం లేదు! నేను ఇదివరకు, అంటే పెళ్ళి కాకముందు ఒక అబ్బాయిని ప్రేమించాను. కానీ మా నాన్నకి ఆ విషయం చెప్పే ధైర్యం చేయలేక, మధుతో మూడు ముళ్ళు వేయించు కున్నాను. తర్వాత పాప పుట్టి, ఇన్నేళ్లు గడిచి పోయింది. అతని జ్ఞాపకాలు నా బుర్రలోంచి డిలీట్ అయిపోయాయ్. ఇప్పుడు మళ్ళీ అతని రాకతో ఆ పాత జ్ఞాపకాలు నా బుర్రలో రీస్టోర్ అయ్యాయ్!... నా మాజీ ప్రియుడు ఇక్కడే విశాఖలో పని చేస్తున్నానని, నా ఫోన్ నెంబర్ సంపాదించి ఫోన్ చేశాడు. నా మనసు మళ్ళీ వెనక్కి వెళ్ళిపోయి, అతనికి ప్రియురాలయిపో మంటోంది. అక్కడి నుంచి మళ్ళీ ఆ ప్రేమని కొనసాగించమంటోంది. పైగా పాప ఉందని చెప్పినా, నోప్రాబ్లం అన్నాడు... ఇంకా ఏం కావాలి? కనుక ఇక నా పాత ప్రేమికుణ్ణే కొత్తగా పెళ్ళి చేసుకుని...చేసుకుని..." అని రెండు మెలికలు తిరిగిపోయి... "ఇక నేను చెప్పలేను బాబూ!... నువ్వే ఊహించుకో!" పూర్తిగా సిగ్గులో మునిగిపోతూ అంది లలిత.

ఆమె మాటలు విన్న గిరిజ, కళ్ళు పెద్దవి చేసి–

"ఇది నిజంగా నువ్ మరో రకంగా సిగ్గు పడాల్సిన విషయమే. నీకేమైనా మతిగానీ పోయిందా లలిత! ఇంత పెద్ద సంసారం, పైగా మీ ఆయన మంచివాడు. చెడ్డ కోపంలో రెండు మాటలంటాడు కానీ, మాచెడ్డ బాధ్యత గల వాడు. నీకు బంగారం లాంటి పాప... నీ కంటూ చక్కటి కుటుంబం ఉంది... నువ్వొక మాయగాడి, చెరుకు మాటలు నమ్మి... నీ జీవితంలో చేదు నింపుకోకు... ఇవన్నీ ఆకర్ష ణలు! ఏదో కొన్ని రోజులు ఆ ఆకర్షణలో అలా అనిపించి అఘోరిస్తుంది. మనసు వెళ్లే చోటికి మనం చచ్చినా వెళ్ళకూడదు. నీలాగే చాలా మంది, ఊహల్లో వారికి వారే ఓ మాయా మహల్‌ని కట్టేస్తున్నారు... అడ్డనుకున్నవారిని మట్టుబెట్టేస్తున్నారు. కనుక నువ్వు బాగా ఆలో

చించుకో. అన్నీ అధిగమించి, ఇంతదూరం స్మైలీ ఫేస్‌తో వచ్చేసావ్... మళ్ళీ వెనక్కి వెళ్ళి నీ జీవితం స్పాయిల్ చేసుకోకు!" లలిత భుజం నొక్కి మరీ చెప్పింది గిరిజ.

"నువ్వు ఎన్నైనా చెప్పు... నేనైతే నిర్ణయించుకున్నాను!" తెగేసి చెప్పేసింది లలిత.

"ఇప్పుడు చూస్తున్నావుగా టీవీల్లో! అయినా ఈ కాలంలో ఎవరినీ మనం నమ్మలేం. కనుక అతన్ని నమ్మాలో వద్దో నువ్వే నిర్ణయించుకో. నేను చెప్పేదయితే మాత్రం వద్దనే!"

లలిత ఏం మాట్లాడలేదు.


గిరిజ– "సరే అయితే...నేను చిన్న పనుండి బయటకు వెళుతున్నాను. మా పాప సంగతి నీకు తెలుసు కదా!... నిన్ననే సైకియాట్రిస్ట్‌ని కలిసాం. మెంటల్ కండిషన్ ఇది వరకు కంటే కొంచెం పర్వాలేదు... ఇప్పుడు మనిషిని గుర్తు పడుతోంది. కాకపోతే ఇంకా మెరుగవ్వాలి. ఇప్పుడు తనని స్కూటీపై తీసుకెళ్తే సరిగా కూర్చోదు. అందుకనే నువ్వు తనకి అలవాటు కాబట్టి, నీ దగ్గర వదిలి వెళుతున్నాను. బయటికి వెళ్లాలనుకుంటే... తనని కూడా తీసుకెళ్ళు..." చెప్పింది గిరిజ.

"సరే! నాకు కూడా ఇపుడు ఏ పని లేదులే... అజయ్ కూడా సాయంత్రం కలుస్తా అన్నాడు." మరోసారి సిగ్గుపడింది లలిత.

తను సరే అని వెళ్ళిపోయింది.

తర్వాత అజయ్ నుంచి ఫోనొచ్చింది.

"ఒకసారి బస్ కాంప్లెక్స్‌కి వస్తావా? కలిసి




మాట్లాడుకుందాం!" అన్నాడు అజయ్.

'సరే' అని పాపని తీసుకుని వెళ్ళింది లలిత. కానీ అజయ్ రాలేదు.

చాలాసేపు చూసింది, రాలేదు.

ఫోన్ చేస్తే, కట్ చేశాడు.


తర్వాత కూడా అతను చేయలేదు.

నిరాశగా ఇంటికి వచ్చింది.

దగ్గర దగ్గర అతను ఓ నెల నుంచి లలితతో టచ్‌లో ఉన్నాడు. ఈ మధ్య వీడియో కాల్స్ కూడా చేసుకున్నారు.

దూరంగా ఎక్కడికో వెళ్లి పోవాలీ... విడాకులు ఎలా అప్లై చేయాలీ... లాంటివన్నీ ముందే ఓ మాట అనేసుకున్నారు.

కానీ మొదటిసారి కలుద్దాం అనుకున్నప్పుడే,




అతనిలా చేయడంతో లలిత బిత్తరపొయై పోయింది.

తర్వాత నాలుగు రోజులకి...

'గుడ్‌బాయ్' అనే మెసేజ్ మాత్రం అతని దగ్గర నుండి వచ్చింది.

ఆశక్తిగా అంతా విన్న గిరిజ, ఏదో కనిపెట్టినట్టుగా...

"నాకు మొత్తం అర్థమైంది. ఆ పాపి, నీపై పీకల్లోతు ప్రేమ నటించి, నిన్నో చేపలా తన వల్లో వేసుకున్నాడు. కానీ బస్టాండ్లో, మా పాపని నీ పాప అనుకోవడంతో, పీకకి తాడు చుట్టుకోబోతున్నట్టు భయపడిపోయాడు."

"అంటే?..." అడిగింది లలిత.

"పిచ్చికుంకా! నీకింకా అర్థం కాలేదా?... అతనికి కావాల్సింది నువ్వు, నీకంటే ముఖ్యంగా జీవితం ఎంజాయ్ చేయడం కావాలి. అతను బాధ్యతలు నెత్తికెత్తుకోలేడు...ఎత్తు పల్లాలు వస్తే కళ్ళు తేలేస్తాడు. అందుకనే, మా పాపని చూసి నీ పాప అనుకుని భయపడిపోయాడు. మానసికంగా ఎదుగుదలలేని మా పాపని చూసి... అతను జీవితాంతం వేగలేనని బెదిరిపోయి అదిరిపడ్డాడు. దానికంటే తనదాన్ని చేసుకోవాలనుకున్న నిన్ను వదులుకుని వెళ్ళిపోవడమే మంచిదని నిన్ను వదిలించుకున్నాడు." అని గిరిజ చెప్పడంతో, లలిత మొహమ్మీద ఎవరో బలంగా ఓ గుద్దు గుద్దినట్టు, ఓ క్షణం మొద్దు చూపులు చూసి... బుద్ధొచ్చినట్టు ఒద్దికగా తలొంచుకు నిలబడింది.

# పరిష్కారం

కట్టా రాంబాబు
9440140510



**ఆనందరావు రెండు రోజుల నుంచి చాలా ఆనందంగా వుంటున్నాడు. ఎప్పుడూ దిగులుగా, ఏదో కోల్పోయిన వాడిలా, జీవితం మీద విరక్తి కలిగిన వాడిగా రోజూ విషాదరావుగా ఆఫీసు కొచ్చే ఆనందరావుని చూసి కొలీగ్సంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు.**

'ఏంట్రా ఆనందూ........ ఏంటి కథ' అని అడిగినా ముసిముసిగా నవ్వుతాడే తప్ప సమాధానం చెప్పడు.

ఆఫీసులో ఏ పనీ సమయానికి చెయ్యనివాడు ఇప్పుడు చకచకా చేస్తున్నాడు. వాళ్ళ ఆఫీసరు కూడా ఆశ్చర్యపోతున్నాడు.

మిగిలిన సిబ్బందిని పిలిచి విషయం అడిగాడు.

"ఏమోసార్! మేమడిగినా పిల్లలు సరిగ్గా చదవడం లేదని స్కూలు నుంచి రిపోర్టులు, భార్యతో అప్పుడప్పుడు పోట్లాటలు ఇవన్నీ ఉన్నా యంటాడు. అందరిళ్ళలో ఇవి మామూలే కదా సార్... అవన్నీ తొలగిపోయాయేమో!..." అన్నాడో ఉద్యోగి.

"బలే చెప్పావ్! అన్నీ ఒక్కసారిగా ఎలా తొలగి పోతాయి? ఏదో ఒక బలమైన సంఘటన అతని ఆనందానికి కారణమై వుంటుంది. అదేమిటో తెలుసుకోండి" చెప్పాడు ఆఫీసరు.

సరే అని అంతా ఆలోచనలో పడ్డారు.

మామూలుగా అడిగితే చెప్పడం లేదు కాబట్టి ఓ చిన్న సన్మానం చేసి అతని నుంచి ఆ రహస్యాన్ని రాబట్టాలనుకున్నారు.

సన్మానం విషయం ఆనందరావుకి చెప్తే అది ఎందుకు చేస్తున్నారో ఊహించి ముసిముసిగా నవ్వుతూ సరే అన్నాడు.

ఆ రోజు రానే వచ్చింది.

ఆఫీసయిన వెంటనే అయిదు గంటలకు ఏర్పాటు చేసారు.


ఆఫీసరుగారు అధ్యక్షత వహించి అతనికి శాలువా కప్పి మెడలో దండవేసి అతని అమితానందానికి కారణమేమిటో సభాముఖంగా తెలియజేయాలని కోరారు.

ఆనందరావు గొంతు సవరించుకుని మాట్లాడటం మొదలు పెట్టాడు.

"నా ఆనందానికి కారణం తెలుసుకోవడానికి మీరంతా ఉవ్విళ్ళూరు తున్నారని నాకు తెలుసు... ఎందుకు చెప్పాలి అని ముందు అను కున్నాను. కానీ నా లాంటి వాళ్ళకి నేను పొందే ఆనందాన్ని పంచాలని చెబుతున్నాను. మొన్న డిసెంబరు 31 అర్ధరాత్రి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నేనూ, నా భార్యా పిల్లలం అంతా కేక్ కట్ చేసి తలో గ్లాసు కూల్‌డ్రింక్ తాగి విషెస్ చెప్పుకుని పడుకున్నాం అంతే! తెల్లారేసరికి అద్భుతం జరిగి... నా ఆనందానికి హేతువైంది..... " అంటూ ఆగాడు.

"అదేంటి కేక్ తిని డ్రింక్ తాగి పడుకుంటే అద్భుతం జరిగి పోతుందా?!" అన్నాడు ఆత్రం ఆగని ఓ ఉద్యోగి.

"మరదే.... చెప్పే వరకు ఆగాలి కదా... నేను రోజూ ఆఫీసుకు వస్తున్నాను మీరంతా గమనిస్తున్నారు. రోజూ మా ఇంట్లో మా ఆవిడతో గొడవే. ఆమె నస భరించలేం. చీటికి మాటికి పోట్లాడుతుంది. విపరీతమైన కోపం... ఒక్కోసారి ఆమె మాట్లాడే మాటలు వింటే చచ్చిపోవాలన్నంత ఆవేశం కలుగు తుంది. జీవితం మీద విరక్తి కలుగుతుంది. ఆమె నోరు ముయ్యడం నావల్ల కావడం లేదు...



ఓరోజు ఏదో మెగజైన్లో ఆరోగ్యసూత్రాల మీద ఆర్టికల్ చదివాను... అందులో ఒక సూత్రం అందరూ తప్పనిసరిగా పాటించాలని వుంది...

పాటించకపోతే? అని...నాలో నేను ప్రశ్నించుకుని దాన్ని ఇంప్లిమెంట్ చేసాను. అంతే పరిష్కారం దొరికింది. కావాలంటే దాన్ని మీరూ ఫాలో అవ్వొచ్చు....."

"విషయం చెప్పరా బాబూ!" అంటూ కంగారుపెట్టాడు ఇంకో ఉద్యోగి.

"ఏముంది ఆ రాత్రి మేం తాగిన కూల్ డ్రింకులలో నేను, మా పిల్లలు నార్మల్ కూలింగ్వి తాగితే మా ఆవిడ చేత ఓవర్ కూలింగ్ వున్న డ్రింక్ను తాగించాను. తెల్లారే సరికి...." అంటూ మళ్ళీ ఆగాడు.


"ఆ తెల్లారే సరికి..... చంపక తొందరగా చెప్పరా బాబూ!"


"ఏముంది?... ఆమె గొంతు పూర్తిగా పోయింది. మాటలు రాక సైగలు చేయడం మొదలెట్టింది. డాక్టరు దగ్గరకెళదామని సైగ చేస్తే... ఆవిణ్ణి వద్దని నేనే తెలిసిన డాక్టరు దగ్గరకెళ్ళి విషయం చెబితే అంత ఓవర్ కూలింగ్ ఎందుకిచ్చావని రెండు చివాట్లేసి మందులు రాసిచ్చి క్రమం తప్పకుండా వాడితే పది రోజుల్లో మామూలు గొంతు రావొచ్చని చెప్పాడు... నేనా మందులు కొనకుండా విటమిన్ టాబ్లెట్లు తీసుకుని మా ఆవిడ చేత వాడిస్తున్నాను. ఇప్పట్లో మాట్లాడే అవకాశం లేదు. గట్టిగా మాట్లాడొద్దని డాక్టరు చెప్పారని కూడా చెప్పాను." కొన్ని క్షణాలు ఆగి...


"కొన్ని నెలల వరకు ఈ బాధ వుండదు ఎందుకంటే వచ్చే నెలలో మా పెద్దోడి బర్త్డే వుంది. తర్వాత నెలలో నాది... ఆ తర్వాతి నెలలో మాఆవిడది. అదయ్యాక మా ఆఖరాడిది... ప్రతీసారి ఆవిడ చేత అలా తాగిస్తూ వుంటే కొన్నాళ్ళకు ఆవిడ మాట్లాడటం తగ్గించేస్తుంది. నేనూ పిల్లలు ప్రశాంతంగా వుంటాం మరి!" అంటూ ముగించాడు.

అంతా "ఆఁ!!" అంటూ నోరావలించి ఆఫీసరుగారితో సహా అందరూ... తమ సమస్యకు పరిష్కారం దొరికిందని ఆనందరావు లాగే ఆనంద పడ్డారు.

## పరీక్ష కాలం!







# నెల నెలా నవ్వుల వెన్నెల


**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ప్రతి నెలా ఒక **అంశం** మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- బాపు బొమ్మ


నిర్వహణ: **లాల్**

























కాస్త పొడవుంటే బాపూ బొమ్మవే
అన్నారు కదండీ..
ఇప్పుడు చెప్పండి!!



తప్పిపోయిన మీఆవిడ బాపు బొమ్మలా ఉంటుందంటే
సరిపోదు... మరిన్ని ఆధారాలు కావాలోయ్..!!
పోలీస్ స్టేషన్



MANI


పెళ్ళప్పుడైనా.. ఇప్పుడైనా నేను బాపు బొమ్మనేనంట మా వారికి


నన్ను మహాత్మాగాంధీగారి బొమ్మతో పోలుస్తావని
ఏ జన్మలో కూడా అనుకోలేదు రాజ ...!
PARK


పెళ్ళికి ముందు సన్నగా బాపుబొమ్మలా ఉన్నావు. ఐస్‌క్రీము. పిజ్జాలు బర్గర్లు తిని లావుగా ఉన్నానని బాధెందుకు. ఇప్పుడు బాపు బొమ్మవే
?!


అబ్బాయి బాపూ గీసిన బొమ్మలా ఉన్నాడు!! నాకు నచ్చేసాడు...!!


పెళ్లయిన కొత్తలో నా నడుము చూసి బాపు బొమ్మా.. బాపు బొమ్మా అని తెగ సంబరపడిపోయే వారే చెల్లీ మీ బావ..!!
ఆ ముచ్చట్లు ఇప్పుడంత అవసరమా కాంతం..

# అద్దెకు వ(ఇ)చ్చిన ఆనందం



మేడా మస్తాన్ రెడ్డి
9441344365

**"ఏమండీ!... ఇప్పుడు మనకు మరో ఇల్లు అవసరమంటారా?... అది కూడా ఊరి చివర కొండ అంచున ఉన్న కాలనీలో అంటున్నారు..." ఆదివారం మధ్యాహ్నం భర్త కంచంలో వేడి అన్నంలోకి ఆవునెయ్యి వడ్డిస్తూ అంది సీత.**


**"అలా అంటావేవిటి సీతా!... మన అబ్బాయి పెద్దవాడు కాడా? వాడికి పెళ్లి కాదా?... అప్పుడు వాడికంటూ ఒక ఇల్లు ఉండొద్దా?" ఆవకాయ కలుపుకుంటూ సమాధానమిచ్చాడు రామారావు**

"వాడికిప్పుడు పదేళ్ళే కదండీ... ఇంకా ఒకటవ తరగతే కదా చదువుతున్నాడు."

"ఒకటి దగ్గరే ఉండిపోతాడా ఏమిటీ...? వాడూ పెరుగుతాడు... నగరమూ పెరుగుతుందీ... ధరలూ పెరుగుతాయీ... కానీ, పెరిగే ధరలతో పాటు మన ఆదాయం పెరగదు కదా!"

"అందుకని అప్పు జేసి ఇల్లు కొంటారా?"

"అప్పు తీరడం ఎంతసేపు సీతా? కొన్న ఇల్లు అద్దెకు ఇచ్చామంటే ఆ బాడుగ దబ్బులతోటే లోను తీర్చేయవచ్చు. భవిష్యత్తులో ఆనందంగా ఉండాలంటే వర్తమానంలో ప్రతి మనిషికీ రెండో ఇల్లు ఉండాల్సిందే!" కరాఖండీగా బదులిచ్చాడు రామారావు.




"సరే... మీ ఇష్టం!" అంది సీత, మరి మాట్లాడకుండా, మారు అన్నంలో గడ్డపెరుగు వేస్తూ.

✦✦✦

నగర పొలిమేరలో డూప్లెక్స్ ఇల్లు కొన్నాడు రామారావు.

కరోనా తర్వాత కాలం కలిసివస్తుందనుకున్నాడు. కానీ, అమెరికా ప్రెసిడెంటు వింత నియమాలవల్ల పెరుగుతుందనుకున్న అద్దె ఇళ్ళ గిరాకీ చతికిలపడిరది.

పైగా పాతికవేల అద్దె అనీ, సిటీకి దూరమనీ ఎవరూ బాడుగకు రావడం లేదు. లోతు తెలుసుకోకుండా గోతిలో దిగాడు రామారావు.

ఇంటి ఖర్చు తగ్గించుకుని ప్రతీ నెలా పాతిక లక్షల బ్యాంకు అప్పుకి వడ్డీ చెల్లిస్తున్నాడు.

'టు లెట్' బోర్డు పెట్టిన ఆరు నెలలకు అనేక పత్రికా ప్రకటనలు ఇచ్చిన తర్వాత రామారావుకి అదృష్టం తలుపు తట్టింది.

✦✦✦

"మీ పేరు?" అడిగాడు రామారావు.

"నా పేరు కోవై కురియన్. కోయంబత్తూరు నుండి కడుపు చేత్తో పట్టుకుని వలస వచ్చిన కుటుంబం మాది."

"తెలుగు బాగా మాట్లాడుతున్నారే!"

"ఆంధ్రాకి వచ్చి చాలా సంవత్సరాలయిందండీ."

"ఎవరెవరు ఉంటారు ఇంట్లో?" అడిగింది సీత.

"నేను, మా ఆవిడ, పెండ్లికాని కూతురు, మా అక్క కొడుకు, ఒక పెట్..."

"పెట్ అంటే కుక్కే కదా?" సందేహంతో అడిగింది సీత.

"అవునండీ! మేము కుక్క అనం. 'పెట్స్' అని అంటాం... మూగ జీవులకు గౌరవం ఇవ్వాలి కదండీ!"

రామారావు సీత వైపు తిరిగి...

"ఎవరు వుంటే మనకెందుకు సీతా! ఎవరున్నా ఒకే కుటుంబమే కదా ఉంటుందీ!" అన్నాడు.

ఎప్పుడెప్పుడు అడ్వాన్సు తీసుకుందామా అనే ఆత్రుతతో ఉన్నాడు రామారావు.

"కురియన్ గారూ! ఎంతోమంది వచ్చి అడిగి వెళ్ళారండీ... మాకు వాళ్ళ మొహాలు నచ్చక ఎవరికీ అద్దెకు ఇవ్వలేదు. మీరెందుకో నాకు బాగా నచ్చారు. ఇక... అద్దె ముప్పైవేలు, మూడు నెలల అడ్వాన్సు. మీరు ఒప్పుకుంటే ఒక సంవత్సరానికి స్టాంపు పేపరు మీద అగ్రిమెంటు రాసుకుందాం!" ఏకబిగిన చెప్పాడు రామారావు.

కురియన్ బేరమాడితే ఐదువేలు తగ్గించవచ్చన్న ఆలోచనలో ఉన్నాడతడు.

విచిత్రం! కురియన్ కిక్కురుమనకుండా ఒప్పుకున్నాడు.

"అలాగే రాసుకుందాం సార్!... అయితే

మధ్యలో మీకు అవసరం వుండి, మీ ఇల్లు మేము ఖాళీ చేయాలంటే మాకు వేరే ఇల్లు చూపించే బాధ్యత మీదే సుమా!" కురియన్ తన మనసులో మాట బైట పెట్టాడు.

'బాధ్యత అంటే బండలెత్తాలా, కొండలెక్కాలా...!' ధీమా పడ్డాడు రామారావు.

అతడి చేతిలో మూడు నెలల అడ్వాన్సు పడడంతో శరీరమంతా మైకం కమ్మినట్లయింది.

భౌ... భౌ... భౌ... అని వీధికుక్కలు మొరుగుతున్నాయి.

అంటే రామారావుకి అర్థమయ్యింది. తన కొడుకు క్లాస్‌మేట్ దినేష్ వాడి జిప్పీ కుక్కతో తన ఇంటికి వస్తున్నాడన్నమాట!

అగ్రిమెంటు పేపరుతో పాటు కురియన్ గుమ్మం దాటుతున్నాడు.

అతడిని రాసుకుంటూ దినేష్ లోపలికి వచ్చాడు.

కురియన్‌ని చూసి జిప్పీ అతడి పాదాలను నాకుతూ, అతని కాళ్ళకు అడ్డం పడాలని ప్రయత్నించింది.

"అంకుల్! ఆ వెళ్ళే అంకుల్‌ని ఎక్కడో చూసి నట్టుందండీ?" అనుమానంతో అన్నాడు దినేష్.

ఆ మాటలు పట్టించుకునే స్థితిలో రామారావు లేడు.

ఇక బ్యాంకు వడ్డీ సునాయాసంగా తీర్చవచ్చనే ఊహల ఊయలలో ఊగుతున్నాడు.

కోవై కురియన్‌తో వ్యవహారం నడపడమంటే ఏవిటో అతడు తన ఇంట్లో అద్దెకు దిగిన తర్వాతగాని రామారావుకు తెలిసిరాలేదు.

✦ ✦ ✦

రెండు రోజుల తర్వాత అద్దెకు ఇచ్చిన ఇల్లు ఉన్న కాలనీ కార్యదర్శి నుండి రామారావుకు ఫోన్‌కాల్ వచ్చింది.

"ఎవరోకానీ ధనవంతుల కుటుంబానికే మీ ఇల్లు అద్దెకు ఇచ్చినట్టున్నారు. భారీ ట్రక్కులు రెండు మూడు వచ్చాయి."

ఆ సమాచారంతో రామారావు పొంగిపోయాడు.


ఆ స్థాయి కుటుంబం కాబట్టే బేరమాడకుండా కురియన్ అడిగిన అద్దెకు ఒప్పుకున్నాడు.


వారానికే ఆ కాలనీ కార్యదర్శి నుండి మరో ఫోన్‌కాల్ వచ్చింది.

ఆ సమయానికి రామారావు స్నానం చేస్తున్నాడు.

సీత ఫోన్ ఎత్తి మాట్లాడింది. అవతల వారి మాటలకు ఆమె మొహం ఎర్ర బడింది.

"ఏమైంది?..." అడిగాడు రామారావు, స్నానంచేసి వచ్చి.






"కాలనీ కార్యదర్శి అర్జెంటుగా రమ్మంటున్నాడు. వెళ్ళి అదేమిటో తేల్చుకుని రండి."

ఆమె అంతే చెబుతుంది. తెలిసినా చెప్పదు. కౌన్ బనేగా కరోడ్‌పతి టైప్. గంటలో కాలనీలో ప్రత్యక్షమయ్యాడు రామారావు.

"మనం ఎవరికి ఇల్లు అద్దెకిస్తున్నామో తెలుసుకుని ఇవ్వవద్దా?.. ఆ ఇంట్లో అనేక జాతుల కుక్కలు... క్షణం కూడా విరామం లేకుండా మొఱుగుతున్నాయి. అవి కూడా తెలివిగా పగలు మొరగవు. నైట్ వాచ్‌మేన్‌లాగ రాత్రుళ్ళు మాత్రమే లంకించుకుంటాయి. వాటినుండి వచ్చే సువాసనతో... మేము ముక్కులూ, ఇంటి కిటికీ తలుపులూ మూసుకోవలసి వస్తోంది. వాటి బెడదనుండి కాపాడండి మహాప్రభో!" కురియన్ నిర్వాకం రామారావు ముందు ఏకరువుపెట్టాడు కాలనీ కార్యదర్శి.

అధ్యక్ష, కోశాధికారులు వంత పాడారు.

రామారావు గుండె గొంతులోకి వచ్చినట్లయింది.

"ఒక్కసారి మాట్లాడి వస్తాను!" అన్నాడు రామారావు గొంతు పెగుల్చుకుని.

కాలనీ సంక్షేమ సంఘంవారు తలలూపారు.

రామారావు ఇక అక్కడ ఆగలేదు.

అద్దెకు ఇచ్చిన తన ఇంటి గుమ్మంలో నిలబడ్డాడు.

ఇంటి ఆవరణలో రకరకాల కుక్కలు కట్టి ఉన్నాయి.

కొన్ని బోనుల్లో బందీ అయి ఉన్నాయి. అన్నీ కలిపి దాదాపు పాతిక పైనే ఉంటాయి.

తనను తాను సంభాళించుకుని కాలింగ్ బజర్ నొక్కాడు.

తలుపు తెరచుకుంది.

గుమ్మంలో కేరళ సంప్రదాయ దుస్తుల్లో ఉన్న ఒక ఆడశాల్తీ ప్రత్యక్షమయ్యింది.

అరటిపువ్వులా ఉంది ఆమె శరీరం.

సుమారు పాతికేళ్లుంటాయి ఆమెకు.

"ఎంద చేటణ ఎవరు వేణం..." అంది వచ్చీరాని తెలుగులో.

రామారావుకు మలయాళం రాదు.

"కురియన్... కుక్కలు... ఓనర్..." అని మాత్రం అనగలిగాడు.

"అచ్చున్ పెట్ షాప్‌లో ఉండు."

పెరటివైపునుండి కూడా కుక్కల మొఱుగుళ్ళు వినిపిస్తున్నాయి.

"ఇన్ని కుక్కలా? అసలు ఎన్ని కుక్కలు?" నోరు తడి ఆరిపోతూ వుండగా అడిగాడు రామారావు, కురియన్ కూతుర్ని.

"టోటల్ థర్టీ నాయగల్."

రామారావు తన ఇంటికి అద్దె ఎక్కువొస్తుందని చూసుకున్నాడు. కురుయన్ వ్యాపారస్తుడని తెలుసుకున్నాడు. కానీ, ఏ వ్యాపారస్తుడో తెలుసుకోలేదు.

"షాప్ అడ్రస్ ప్లీజ్..."

అతడి చేతికి విజిటింగ్ కార్డ్ అందించిందామె. పాత సెంట్రల్ జైలు వెనుక వీధిలో ఉంది, కురియన్ నడిపే పెట్ షాపు.


మరో గంటలో అక్కడ వాలిపోయాడు రామారావు.

షాపులో రకరకాల బోనులు, వాటిలో రాకాసి పరిమాణంలో ఉన్న కుక్కలు మొదలుకొని, రెండు అరచేతుల మధ్యలో ఇమిడిపోగల బుజ్జిముండలు వరకు ఉన్నాయి, కుయ్ కుయ్‌లు... కయ్ కయ్‌ల శబ్దాలు చేస్తూ.

"వెల్‌కమ్ సార్! ఏమిటి ఇలా వచ్చారు? చిన్న బొచ్చు కుక్కపిల్ల కావాలా?"

రామారావుకు చిర్రెత్తుకొచ్చింది.

"కాలనీవాళ్ళు నా బొచ్చు పీకుతున్నారు... అమాయకుడ్ని! కుక్కల్ని అమ్మే వ్యాపారమని తెలియక మా ఇల్లు అద్దెకిచ్చాను."



"అగ్రిమెంటులో పెట్స్ ఉన్నాయని రాసు కున్నాం కదా సార్...!"

"పెట్ అని చదువుకున్నాను. పొరపాట య్యింది. మీ అడ్వాన్సు తిరిగి ఇచ్చేస్తాను... దయచేసి వేరే ఇల్లు వెతుక్కోండి."

"లాభంలేదు సార్!... నగరం సరిహద్దుల్లో నూరు, నూటయాభై వరకు అద్దెఇళ్ళు చూశాం. చివరకు ఒక మహానుభావుడు ఇచ్చిన సలహా ఇచ్చాడు. అప్పుడు..."

"అప్పుడు బకరాగాడ్ని నేను దొరికాను. అవునా?" కసిరాడు రామారావు.

"అలా అనకండి సార్. మీరు మాకు దేవుడు సార్."

"అయితే ఇంకేం... నా ఫోటో తగిలించి, దానికో దండ వేసేయండి. ఒక పనైపోతుంది."


"మూగజీవులు కదా సార్! మానవత్వంతో ఆలోచించండి."

"కుక్కల గురించి ఆలోచించేటప్పుడు మాన వత్వం ఏవిటి నా పిండాకూడు..." రామా రావుకు అరికాలు మంట నెత్తికెక్కింది. చెడా మడా తిట్టి పారేశాడు.

కురియన్ తన ఉద్యోగికి సైగచేశాడు.

ఐదు నిమిషాలలో టు టౌన్ పోలీస్ స్టేషన్, అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ షాపులోకి జొర బడ్డాడు. మౌనంగా అగ్రిమెంటు పేపరు అతడి ముందుంచాడు కోపై కురియన్.

"జీవకారుణ్య సంఘంవాళ్ళకి తెలిస్తే... కోర్టులో కేసు వేస్తారు!" అని రామారావును




మందలించి బైటికి పంపించేశాడు ఏఎస్సై.

తాను వెళ్ళేముందు కురియన్‌కు కన్ను కొట్టాడు, నవ్వుతూ.

రామారావుకు తెలిసిన అధికారుల చేత, బంధుమిత్రుల చేత కురియన్‌కి చెప్పించి చూశాడు. కానీ, అతడిని ఖాళీ చేయించలేక పోయాడు. ఇలా అలా కురియన్ అద్దెకు దిగి తొమ్మిది నెలలు గడిచిపోయాయి.

ఇక లాభంలేదని ఒప్పందం ప్రకారం రామారావు నగరం నాలుగు మూలలా తిరిగి కురియన్‌కు ఇల్లు వెతికిపెట్టాడు.

దాని అద్దె కూడా పాతికవేలే!

"ఇంకేం! నేను మీకు చెల్లించిన మూడు నెలల అడ్వాన్సు కొత్త ఇంటి యజమానికి చెల్లించండి. మంచిరోజు చూసుకుని ఇల్లు మారతాం!" కురియన్ కూల్‌గా మెలిక పెట్టాడు.


ఆ మంచిరోజు రావటానికి మరో మూడు నెలలు పట్టింది. ఈ మూడు నెలలు అద్దె ఎగవేశాడు కురియన్. కరెంటు బిల్లు, వాటరు బిల్లు కట్టలేదు. అసోసియేషన్ మెయింటెనెన్స్ జోలికి వెళ్ళలేదు. కురియన్ కుటుంబం తన ఇంటిని పందులదొడ్డి కంటె హీనంగా మార్చి పెట్టింది. ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులతో, తలుపు చెక్కలతో ఏం పనిపడిందో వాటిని మొత్తం పీకి... పనికి రాకుండా చేసారు. వాష్‌రూమ్‌లు రైలుజనరల్ బోగీలో వాటికంటే అధ్వాన్నంగా తయారయ్యాయి.

కొత్త ఇంటి యజమాని అడ్వాన్సు సొమ్ము అందుకోవడానికి తహతహలాడుతున్నాడు. ఆ యజమాని మొహం స్థానంలో రామారావుకు అమ్మోరుకి బలి ఇచ్చే మేక మొహం కనిపి స్తోంది. రామారావు సొంత డబ్బు చేతులు మారింది.

కొత్త అగ్రిమెంటుతో... కొత్త ఇంట్లోకి మారింది కురియన్ కుటుంబం.

రామారావుకు తన తక్షణ కర్తవ్యం బాగానే గుర్తుంది. ఎంతోకొంత అప్పుచేసి ఇల్లు మరమ్మత్తు చేయించాలి. ఆ వెంటనే ఇంటి బయట ఇలా బోర్డు పెట్టించాలి.

"ఇల్లు మనుషులకు మాత్రమే అద్దెకివ్వ బడును."



# నవ్వులాట



గాంధీ మనోహర్, 98490 51846

## అల్టిమేట్ లవర్

**గొప్ప ప్రేమికులు ఎవరు అని పాతతరం వాళ్ళని అడిగితే... సలీం, మజ్ను, దేవదాసు, పార్వతీ... అని వాళ్ళ పేర్లు తడుముకోకుండా చెబుతారు. కానీ ప్రేమసంద్రం అనే ఊరి వాళ్ళని అడిగితే మాత్రం... కొండబాబు పేరు టక్కున చెబుతారు. మరి ఇంత రెపుటేషన్ వున్న ఆ ప్రేమికుడి గురించి తెల్సుకోవాలంటే ఆయన గారి లవ్వు లీలలు కూలంకుషంగా తెల్సుకునేందుకు కొన్నాళ్ళు వెనక్కి వెళ్ళాలి.**

✦✦✦

కొండబాబు ఇంజినీరింగ్ ఫినిష్ చేసి ఇంటి దగ్గరే వుంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తుండే వాడు. వన్ ఫైన్ డే తమ దూరపుబంధువు ఒకావిడ చనిపోయిందనీ ఆ చావుకు అటెండ్ అయి రమ్మని కొండబాబు పేరంట్స్ చెప్పారు.

పెళ్లిళ్లకు తప్ప చావులకు వెళ్ళడం అస్సలు ఇష్టం లేని కొండబాబు ఏదో సాకు చెప్పి తప్పించుకోవాలని చూశాడు గానీ అది వర్క వుట్ కాలేదు... దాంతో తన పేరంట్స్‌ని తిట్టుకుంటూ ఆ చనిపోయిన ఆవిడ ఊరికి తన బైక్‌లో అయిష్టంగా బయలుదేరాడు.

చనిపోయిన ఆవిడ వయసు నూట రెండేళ్ళట. అందుకే ఆ ఇంట్లో విశాదఛాయలు అలుము కోలేదు. శవాన్ని తొందరగా తగలేట్టేసి 'ఓ పని అయిపోయింది' అని అనుకునే ధోరణిలో వున్నారు ఆ శవం తాలూకు ఫ్యామిలీ మెంబర్స్.

కొండబాబు తను హాజర్ అయినట్టు ఎస్టాబ్లిష్ చేసుకుని ఇక ఆ చావింటి నుండి మెల్లిగా జారుకుందామనుకుంటూ వుండగా... ఓ అద్భుతం జరిగింది. అక్కడికి బ్యూటిఫుల్‌గా వుండే సుకన్య అనే పెళ్ళీడుకొచ్చిన యువతి వచ్చింది. ఆ యువతి అందంగా తయ్యారయి డ్రెస్ కూడా కూసింత బోల్డ్‌గా వేసుకుని వచ్చింది... ఆ కారణంగా ఆ పడుచు పిల్ల సెంట్రాఫ్ ద అట్రాక్షన్ అయింది.దాంతో కొండబాబు యుద్ధ ప్రాతిపదికిన సుకన్య ప్రేమలో పడిపోయాడు. కొండబాబు కళ్ళు సుకన్య వైపు తప్ప మరోవైపు చూడడం లేదు. అది సుకన్య పసిగట్టింది. దాంతో సుకన్య తన వయ్యారాల డోసు మరింత పెంచింది.


ప్రేమైనా పెళ్ళైనా చివరికి చావైనా... అది సుకన్యతోనే అని మనసులోనే తీర్మానం చేసుకున్నాడు. అందుకు తగ్గ ప్రయత్నాలు ఇప్పటి నుండే ముమ్మరం చేయాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు. ఆ ప్రయత్నాల్లో భాగంగా సుకన్య దగ్గరకు వెళ్లి తాగడానికి నీళ్ళు అడిగాడు... సుకన్య కూడా ఇష్ట పూర్వకంగా తెచ్చి ఇచ్చింది.

ఈ ఘటన చాలు వాళ్ళ ఇద్దరిలో ప్రేమకు బీజం పడిందని తెలియడానికి.

ఆ ముసలావిడ అంత్యక్రియలు అయ్యే వరకు... అవకాశం దొరికినప్పుడల్లా సుకన్య, కొండబాబు సైగలతో ముసిముసి నవ్వులతో ప్రేమించుకుంటూ వున్నారు.

మధ్యాహ్నం ఒంటి గంటకల్లా చనిపోయిన ముసలావిడను తగలేట్టేసినారు.

చావుకు వచ్చిన జనాలు... ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు. చనిపోయిన ముసలావిడ వాళ్ళ ఇంటిలో సుకన్య ఎవరితోనో మాట్లాడుతోంది. సుకన్యని వదిలి కొండబాబుకు వెళ్లాలని లేదు. కనీసం బై చెప్పి వెళ్లాలనీ కుదిరితే ఫోన్ నెంబర్ అడిగి తీసుకోవాలని అనుకున్నాడు.




అందుకే బయలుదేరి వెళ్ళిపోకుండా తన బైక్ దగ్గర నిలబడి ఏదో పనున్నట్టు కొండబాబు వెయిట్ చేస్తున్నాడు.

కాసేపు అయ్యాక... కొండబాబు దగ్గరకు సుకన్య వచ్చి– "నన్ను మా ఊళ్ళో దింపి వెళ్తావా ప్లీజ్?" అని లవ్వబుల్‌గా అడిగింది.

"మీ ఊరేది?" అని కొండబాబు అడగక ముందే బైక్ ఎక్కి కూర్చుంది.

సుకన్యను కొండబాబు తన బైక్ మీద తీసుకెళ్తూ హీరోలా ఫీల్ అయ్యాడు.

రోడ్ ఎగుడు దిగుళ్ళు వుండడం వల్ల పడిపోకుండా కొండబాబుని వెనుక నుండి హగ్ చేసుకుని కూర్చుంది.

ఇలా అవకాశం ఇచ్చినందుకు కొండబాబు

తన అదృష్టానికి కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.

సుకన్యను ఊళ్ళో దింపిన కొండబాబు హేజిటేట్ చేస్తూ ఫోన్ నెంబర్ అడిగాడు.

మరో మాట మాట్లాడకుండా కొండబాబుకు వెంటనే మిస్డ్ కాల్ ఇచ్చింది.

దాన్ని కొండబాబు 'మై హార్ట్' అని సేవ్ చేసుకున్నాడు. అది చూసిన సుకన్య సిగ్గు పడుతూ అక్కడి నుండి వెళ్ళిపోయింది.

సుకన్య కనుమరుగయ్యే వరకు చూసి ఆ దరిమిలా అక్కడి నుండి భారంగా కదిలాడు.


✦✦✦

మరుసటి రోజు సుకన్యను తీసుకుని సిటీకి వెళ్ళాడు కొండబాబు. అక్కడ ఒకే పుల్ల ఐసు తీసుకుని... దాన్నే ఇద్దరూ జుర్రుకుని తిని వాళ్ళది కల్మషం లేని ప్రేమగా చాటుకున్నారు.

ఇది మొదలు ఇద్దరూ రోజూ సిటీకి వచ్చి రెస్టారెంట్స్, సినిమా థియేటర్స్, పార్కులు, పబ్బులు... ఇలా చెడ తిరుగుతూ ఎంజాయ్ చేసేవాళ్ళు. ఈ దెబ్బతో ఇద్దరూ తిరుగులేని ప్రేమికులు అయిపోయారు.

దాంతో ఒకర్ని విడిచి ఒకరు ఉండలేని పరిస్థితి నెలకొంది.

ఒకరోజు సుకన్య పేరుని కొండబాబు తన ఒంటి మీద... దజనుకు పైగా టాటూలు వేయించుకున్నాడు. వాటిని ఫోటోలు తీసి సుకన్యకు వాట్స్ అప్ చేశాడు. అవి చూసిన సుకన్య ఆనందభాష్పాలు రాలుస్తున్న ఎమోజీ పెట్టింది.




ఇలా వీళ్ళ ప్రేమ పిచ్చి పీక్స్ లో వుండగా...

ఉద్యోగం నిమిత్తం కొండబాబు బెంగుళూరు వెళ్ళాల్సి వచ్చింది. మూడురోజుల పాటు సుకన్యను వదిలి వెళ్ళడం ఇష్టం లేకపోయినా పేరంట్స్ బలవంతం మీద ఏడ్చుకుంటూ వెళ్ళిపోతాడు.

కొండబాబు బెంగుళూరులో వుండగా... సుకన్యను ఆమె డాడీ బలవంతంగా రాజానంద్ అనే వాడికి ఇచ్చి పెళ్లి చేసేశాడు. ఇది తెల్సుకున్న కొండబాబు ఇక బతకడం వేస్టు అని ఫుల్‌బాటిల్ ఫినాయిల్ గట గటా తాగేశాడు. అది కల్తీది కావడంతో కొండబాబు చావకుండా బతికిపోయాడు.

రాజానంద్ వాళ్ళ ఊరు తమిళనాడులోని మధురై. పెళ్లి అయిన మరుసటి రోజే సుకన్యను రాజానంద్ తీసుకుని... తన ఊరికి వెళ్ళిపోయాడు.

సుకన్య లేని జీవితం తనకి అక్కరలేదని కొండబాబు మరో రెండుసార్లు ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. కానీ అతగాడి పేరంట్స్ సకాలంలో హాస్పిటల్‌కు తీసుకెళ్ళి కొండబాబు 'శవం' అవకుండా సేవ్ చేసుకున్నారు.

సుకన్యను తలచుకుంటూ... డే అండ్ నైట్ ఏమీ తినకుండా చీపు లిక్కర్ తాగడం చేసేవాడు. దాంతో ఆరోగ్యం అటకెక్కింది. అతగాడి పేరంట్స్ బాగా డబ్బుగల వాళ్ళు కావడంతో కార్పోరేట్ హాస్పిటల్ పడేసి యమలోకం వెళ్ళకుండా కాపాడుకున్నారు.


అంతటితో ఊరుకోక కొండబాబు మధురై వెళ్ళాడు.

అక్కడ సుకన్య ఇంటి ముందు... కాపలా కుక్కలా పడిగాపులు కాసేవాడు. ఎన్ని రోజులైనా సుకన్య గ్లిమ్స్ కూడా కొండబాబుకి దక్కలేదు. సుకన్య ఇంట్లో పనిమనిషితో కొండబాబు పరిచయం చేసుకున్నాడు.

'సుకన్య ఎలావుంది?' ఆమెను అడిగాడు.

సుకన్య తన భర్తతో సఖ్యతగా లేదని ఆ పని మనిషి చెప్పింది.

తనని ఘాటుగా ప్రేమించిన సుకన్య ఇంకొకరితో ప్రేమగా ఎలా వుంటుంది? చచ్చినా ఉండదు... ఉండలేదు! మనసులో అనుకున్నాడు కొండబాబు



సుకన్య ను కొండబాబు ఎలాగైనా కలిసి... "నీ భర్తకు విడాకులు ఇచ్చి వచ్చేసేయ్... నేను పెళ్లి చేసుకుంటాను అనో... నాతో ఇప్పుడే లేచి వచ్చేయ్... బెంగుళూరు పారిపోదాం... అక్కడే మన శేష జీవితాన్ని ఎంజాయ్ చేస్తూ గడిపేద్దాం!" అని చెప్పాలనీ ఆ బృహత్తరమైన అవకాశం కోసం సుకన్య ఇంటి గేటు ముందు ఎదురు చూస్తుంటాడు.

కానీ ఎన్నాళ్ళు అయినా సుకన్యను కలిసే భాగ్యం మన కొండబాబుకి రాదు.

ఇలా వుండగా కొండబాబు పేరంట్స్ మధురై వచ్చి ఇతగాడిని బలవంతంగా తీసుకుని వెళ్లి తమ ఇంట్లో పడేశారు.


మళ్ళీ మధురైకి పారిపోకుండా టైట్ సెక్యూరిటీ పెట్టి కట్టడి చేశారు.

సుకన్యతో తనని కలవకుండా చేస్తున్న పేరంట్స్ మీద చెయ్యి చేసుకున్నాడు. అన్నం తినకుండా నీళ్ళు తాగకుండా అలిగి కూర్చున్నాడు.

నార్త్ కొరియాలో సైకాలజీ చదివిన సైకాలజిస్ట్ చేత ట్రీట్మెంట్ ఇప్పించారు. అయినా కొండబాబు మారలేదు. సుకన్య లేని జీవితం నిరర్థకం అనే భావంలో వుంటాడు.

ఇలా వుండగా... టీవీలో ఓ బ్రేకింగ్ న్యూస్ వస్తోంది... అది చూసిన కొండబాబు మైండ్ బ్లాంక్ అయి మటాష్ అయిపోయాడు.

ఎక్యూరేట్‌గా చెప్పాలంటే రోడ్‌రోలర్ తన మీద ఎక్కి పోతున్నట్టు ఫీల్ అయ్యాడు...




ఎందుకంటే ఆ న్యూస్ ఎవరి గురించో కాదు కొండబాబు విచ్చలవిడిగా ప్రేమించిన సుకన్య గురించే!


దాని సారాంశం ఏంటంటే ...

సుకన్య అనే అమ్మాయి మూడో తరగతి నుండే బుల్లెబ్బాయ్ అనే వాడిని ప్రేమిస్తూ ఆ కార్యక్రమాన్ని ఇప్పటి వరకు వరకు కొనసాగిస్తూ వస్తోందనీ అది తెల్సుకున్న ఆమె నాన్నగారు... తన కూతురిని రాజానంద్‌తో హుటాహుటిన పెళ్లి జరిపించి మధురైకి పంపేశాడనీ కానీ తర్వాత బుల్లెబ్బాయ్ మధురై వెళ్లి సుకన్యతో రహస్యంగా భేటీ అయ్యేవాడనీ... ఆ విషయం తెల్సుకున్న రాజానంద్... తన అర్ధాంగి సుకన్యకు వార్నింగ్ ఇచ్చాడనీ... అయినా సుకన్య తన పద్ధతి మార్చుకోకుండా బుల్లెబ్బాయిని తన ఇంటికే పిలిపించుకుని ములాఖత్ అయ్యేదనీ అది తెల్సుకున్న రాజానంద్ ఒకరోజు కాపు కాసి... బుల్లెబ్బాయిని పట్టుకుని కొట్టబోతుంటే సుకన్య మటన్ కొట్టే కత్తితో రాజానంద్ మీద దాడి చేసి... నలభై ఎనిమిదిసార్లు పొడిచినట్టు... పోస్ట్ మార్టం రిపోర్ట్‌లో తేలిందనీ ఇప్పుడు సుకన్య, బుల్లెబ్బాయ్ పరారీలో వున్నారనీ వాళ్ళని పట్టుకోవడానికి పోలీసు బృందాలు తీవ్రంగా గాలిస్తున్నట్టు... న్యూస్‌రీడర్ గద్గద స్వరంతో చెప్పుకుపోతోంది....

"ఈ అమ్మాయి కోసమేనేరా ఇన్నాళ్ళు నువ్వు చస్తూ బతికింది?" అని అంది కొండబాబు అమ్మ .

మళ్ళీ ఆమె... "ఒకవేళ నువ్వు ఆ పిల్లను పెళ్లి చేసుకుని వున్నా అది నిన్నూ కూడా ఇలాగే చేసేదేమో కదరా?" అని తన అనుమానాన్ని వ్యక్తం చేసింది.

దాంతో కొండబాబు అవమానంతో సిగ్గుతో గిల్ట్ తో గిల గిలా కొట్టుకున్నాడు. తన మొహం












**1961, 62** వ సంవత్సరాల్లో ఆంధ్రపత్రిక దిన పత్రికలో ఒకేసారి రెండు ఫీచర్లు నిర్వహించారు బాపుగారు.


అవి- **మనవాళ్లు**(మొదటి పేజీలో పాకెట్ కార్టూన్) అదే రోజు పేపరులో కొన్ని పేజీలు ఇలా తిప్పగానే ఐదో పేజీలో గాని, ఆఖరి పేజీలో గానీ **బుడుగు కార్టూన్ స్క్రిప్ట్ స్ట్రిప్** (నాలుగు కాలమ్స్ ) వస్తుండేవి.

ఒకేసారి రెండు ఫీచర్లని నిర్వహించడం బాపుగారి ప్రతిభకి నిదర్శనం.

అవి కాకుండా ఆయన ఆ కథలకీ ఈ కథలకీ బొమ్మలేయడం
పబ్లిషర్లు అడిగిన నవలల అట్టమీద బొమ్మలేసి పెట్టడం...
ఇవన్నీ ఎలా సాధ్య పడిందో మనకర్థం కాదు!!

60ల నాటి బాపు అభిమానులు... ఆ దిన పత్రిక చదివిన వారికి ఇంకా ఆ కార్టూనులు జ్ఞాపకం ఉండి ఉంటాయి. మళ్లీ ఆ కార్టూన్లు ఆ పేజీలతో సహా కళ్ళముందు కొస్తే ఎంత థ్రిల్లింగా వుంటుంది !?

అదే ప్రయత్నం చేసింది బాపూ ఫ్యామిలీ!




మనవాళ్లు- బుడుగు కలిపి ఆనాటి పేపర్ సమగ్ర స్వరూపం మీద మూడు సంకలనాలుగా ప్రచురించారు.

అవే కాకుండా 1956 నుంచి 1962 వరకు బాపు గారు, వేసిన రేఖాచిత్రాలు రెండు పేజీల (డబుల్ (స్ప్రెడ్) రేఖాచిత్రాలు జ్ఞాపకాలు పేరుతో రెండు సంచికలుగా వెలువరించారు.

చిత్రం ఏంటంటే జ్ఞాపకాలు, డబుల్ స్ప్రెడ్ చిత్రాలు చూస్తుంటే అప్పటికి అవి అద్భుతాలు!

కాలం గడుస్తోన్న కొద్దీ ప్రతి ఐదేళ్లకి బాపుగారి చరిత్ర శైలి మారుతూనే ఉంది. ఎన్నిసార్లు మారినా అది బాపు బొమ్మే!... అలాగే అద్భుతం!

ఎప్పటికప్పుడు బాపు బొమ్మే అమోఘం!

బాపు అభిమానులకి ఈ పుస్తకాలు చూస్తూంటే...
పాతరోజులు గుర్తుకొస్తున్న పండగలాగే ఉంటుంది-

కొత్తగా బొమ్మలు నేర్చుకుందామనుకున్న చిత్రకారులకి ఈ బొమ్మల్లో ఎక్కువ రేఖలు, రేఖల్లో వెలుగు నీడలు చిత్రించడం ఎలాగో పాఠాల్లా ఉపయోగపడతాయి.

ఈ పుస్తకాలు కావాలంటే... 'ఈమెయిల్' లో సంప్రదించి కొనుగోలు చేసుకోవచ్చు.

**మెయిల్ ఐడి:** Paperpapayi@gmail.com



# ఏదీ వూరికే రాదు...



పసుపులేటి సుధారాణి
850090939

**మా అత్తగారి అత్తగారి వూళ్లో ఓణీల ఫంక్షనుందని వెళ్ళ డానికి తెల్లవారుఝామునే లేచి రెడీ అయ్యి మా మామయ్య గారు, అత్తగారు, మావారు, మా అబ్బాయి, నేను అందరం కలిసి కారులో బయల్దేరాము. మేము వెళ్లే వూరు ఖమ్మం పక్కనే వున్న పండితాపురం అనే పల్లెటూరు.**

ముందురోజే మా అత్తగారు ఆర్డేరేసేశారు. ఫంక్షన్ అయిపోయిన తర్వాత ఆ వూళ్ళోనే వున్న మన చేను, దాని తీరుతెన్నులు అజ కనుక్కుని చూసి రావాలని...అంతేకాదు, నేను ఎప్పుడూ చూడలేదు కాబట్టి నేను కూడా వాళ్ళతోపాటు చేనుకి వెళ్ళాలని...(చూసేందుకు మాత్రమే) అంటే ఒక ఖర్చుమీద నాలుగు పనులు పూర్తి చేసుకురావాలనే ఆశయం కలది మా అత్తగారు.

అక్కడికి చేరుకున్నాక చుట్టాలు పక్కాలు ఒకరి కొకరం పరామర్శించు కున్నాక, నిండుగా అలంకరించి కుర్చీలో కూర్చోబెట్టిన చిన్నపిల్లని తలా నాలుగు అక్షింతలు వేసి ఆశీర్వదించి భోజనాల దగ్గరకి వెళ్ళి పోయాము అందరము. అక్కడ కాసేపు కూర్చుని భోజనాలయ్యాయని పించుకుని మళ్ళీ అందరం కలిసి ఆ వూళ్ళోనే వున్న మా పెద్దమావయ్య గారి యింటికి వెళ్ళాము. ఆ ముచ్చటా ఈ ముచ్చటా మాట్లాడు కుంటూండగా మా అత్తగారు గుర్తుచేసింది... 'చేనుకి వెళ్ళి చూసిరావాలని.' ఇలాంటివి అస్సలు మర్చిపోదు ఆవిడ. ఇంకేముంది "అలస్యమయిపోతుంది వెళ్దాం పదండి" అని లేచారు మా మావయ్య గారు.

"ఒదినా! నువ్వెప్పుడూ చూడలేదు కదా! నువ్వు కూడా రా వెళ్దాం!" అంది మా చిన్నమావయ్యగారి కూతురు సరోజ.

"అమ్మో! ఈ ఎండలో నేను రాను!" భయంగా అన్నాను.

"కారులోనే కదా వెళ్ళేది! నువ్వేమన్నా నడుస్తున్నావా? ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు చూసుకుంటారు మీ పొలం మీరు?... వెళ్ళు!" కొంచెం గదమాయింపుగానే అన్నది మా అత్తగారు.

ఆమెకెప్పుడూ నన్నెప్పుడు ఎండలో తిప్పుదామా... అని చాలా ఆలోచన. కానీ నేనే ఓ పట్టాన దొరకను.

"పిన్నీ వెళ్దాం రా!... చేను దగ్గర చాలా బాగుంటుంది!" బతిమాలుతు న్నట్లుగా అంది మా బావగారి కూతురు నవ్య.


ఇంకా ఎక్కువసేపు అడిగించుకోవడం ఎందుకులే అని... "సరే! పదండి" అన్నాను పచ్చని చేలు, బోర్లోంచి పెద్ద ధారగా వచ్చే నీళ్ళను ఊహించుకుంటూ.

మావయ్యగారు, మావారు, మా అబ్బాయి, సరోజ, నవ్య, నేనూ అయిదుగురం కలిసి అట్టహాసంగా నాలుగు వాటర్ బాటిల్స్ పట్టుకుని పొలోమని కారెక్కాము.

ముందు కొంచెం దూరం రోడ్డుమీద సాఫీగానే సాగిన కారు కొంత దూరం వెళ్ళాక... రోడ్డుమీదినుంచి ఒక్క ఉదుటున కిందికి దుమికి పొలాల్లోకి ప్రవేశించింది. అక్కడినుండి మమ్మల్ని కిందకీ పైకీ ఎగరేస్తూ వుయ్యాలలూపుతూ... కొంతదూరం ముందుకు తీసుకువెళ్ళి ఒక మిరపచేను పక్కన ఆపారు.

మిరపచేను విరగకాసి వుంది. దానికి చుట్టూ గట్టుమీద టమాటాలు, బొబ్బర్లు, సొరపాదు, బీరపాదు, బెండ, వంకాయ మొదలైన కూరగాయ మొక్కలు కాసి వున్నాయి. వాటిని చూస్తే నాకొక అయిడియా వచ్చింది. 'ఎక్కడో వుండి బిజినెస్‌లంటూ పరుగులు తీసేకంటే ఇక్కడే వుండి వ్యవసాయం చేసుకోవచ్చు కదా! చేలో పంటలు పండుతాయి. స్థలం వృథా కాకుండా గట్టుమీద కూరగాయల మొక్కలు పెంచుకుంటే ఎంచక్కా కూరగాయలు కొనకుండా సరిపోతాయి.' ఆ మాటే అంటే మా ఆడపడుచు "వ్యవసాయం చేయడమంటే కంప్యూటరు ముందు కూర్చుని కీబోర్డు మీద వేళ్ళు కదపడం కాదు వదినా!" అంది నవ్వుతూ.

"ఏముంది సరూ! ఇంట్లో మొక్కలు పెంచుకో వడం లేదా? చేలో అయితే ఎక్కువ మొక్కలు పెంచాలి. అంతేగా!" అన్నాను అదేదో నాకు అరచేతిలో అరటిపండు అన్నట్లు తేలిగ్గా. అలా అంటూనే వంగి బొబ్బర్ల చెట్లకి వున్న ఎండి పోయిన బొబ్బర్లు కాయలు కోయబోయాను.



"పిన్నీ!... వచ్చేటప్పుడు కోసుకుందువు గానిలే" అని గభాలున నా చేయి పట్టుకుంది నవ్య.

"విత్తనాల కోసం రా!" అంటూ నవ్వుతూ కదిలాను.

మాకు దాదాపు పది అడుగుల దూరంలో మా మావయ్యగారు, వాళ్ల అబ్బాయి, వాళ్ల అబ్బాయి నడుస్తున్నారు. మేం నెమ్మదిగా మాట్లాడుకుంటూ నడుస్తున్నాము...పైన ఎండ మండిపోతోంది.పచ్చటి చేలు చూడొచ్చని ఆశ పడిన నాకు ఎటుచూసినా పంటంతా కోసేసిన ఎండిపోయిన చేలే దర్శనమిస్తున్నాయి. ఆ మాటే అంటే మార్చినెలలో పచ్చని పొలాలు ఎందుకు వుంటాయి పిన్నీ!" అని చావుకబురు చల్లగా చెప్పింది నా కూతురు.


"పిన్నీ! చీర కుచ్చెళ్ళు కొంచెం పైకి పట్టుకో లేకపోతే... ఏ ముళ్ళకంపో పట్టి నీ కొత్తచీర చినిగిపోతుంది." హెచ్చరించింది నవ్య.

నిజమే అనిపించి చీర కుచ్చెళ్ళు కొద్దిగా పైకి పట్టుకుని గతుకులుగా వున్న గట్టుమీద నడవడం ప్రారంభించాను. కాసేపటికే గట్టుకి అటూ యిటూ వున్న ఎండిన కంప పొదాలపై వరకూ గీరుకుపోయాయి. చీర చినిగితే చినిగిందని కిందికి వదిలేసి నుంచున్నాను. మాట్లాడుకుంటూ ముందు నడుస్తున్న సరోజ, నవ్య తిరిగిచూసి వెనక్కి వచ్చారు.

"వదినా నీ పనైపోయిందా?" నవ్వుతూ పరామర్శించినట్లుగా అడుగుతుంటే ఆడపడుచుని ఏమనలేక... "ఆc!... పనంతా అయిపోయింది. మాడుమీద ఆమ్లెట్ వేసేస్తే పూర్తిగా అయిపోయినట్లే. కోడిగుడ్డే లేదు" ఉక్రోషంగా అంటూ ఆకాశంకేసి చూడబోయి... 'నన్నే విమర్శిస్తావా?' అన్నట్లు... మండిపడుతున్న సూర్యుడిని చూడలేక నేలని చూస్తూ ముందుకి కదిలాను.

"ఆమ్లెట్ ఏమిటి పిన్నీ?" అయోమయంగా అడుగుతున్న నవ్యని చేయిపట్టుకుని... "నే చెప్తాలే పద!" అంటూ ముందుకు తోసింది సరోజ.

మిట్టమధ్యాహ్నం చేలు, చేమలూ చూసి రమ్మని చెప్పినవాళ్ళని (మా అత్తగారిని) ఎప్పటికైనా ఇలాగే నడిపించాలని ఆ క్షణమే భీష్మ శపథం చేసుకున్నాను!




గొంతు ఎండిపోతుంది. పెద్ద ధారగా నీళ్ళు వచ్చే బోరుపంపులు లేకపోగా తెచ్చిన వాటర్ బాటిల్స్ కూడా అన్నీ కారులోనే వుండి పోయాయి. 'అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని' అంటే ఇదేనేమో! పోనీ వెనక్కి వెళ్ళి తెచ్చుకుందామా అని వెనక్కి తిరిగి చూస్తే కారు ఎక్కడో దూరంగా చిన్న నలకలాగా కనిపిస్తోంది.

ముందుకు చూస్తే ముందు నడుస్తున్న మూడు తరాలూ చాలాదూరం వెళ్ళిపోయి మూడు నలకల్లాగా కనిపిస్తున్నారు. చేసేదేం లేక వాళ్ళనే అనుసరించసాగాను.

ఎత్తు చెప్పులు కావడంతో మట్టిపెళ్ళల మీద సరిగ్గా నడవలేక పడిపోబోతుంటే...

"పిన్నీ, పడిపోతావ్! జాగ్రత్త!" అంటూ గభాలున నన్ను పట్టుకుంది నవ్య.

ఇదంతా చూసిన సరోజ– "నిన్ను ఇక్కడికి వర్షాకాలంలో తీసుకురావాలి వదినా!" అంటూ సరదా పడింది.

'వర్షాకాలంలో అయితే నేను జర్రు బుర్రులాడుతూ వున్న మట్టిలో వందసార్లు పడితే చూసి తరించాలని కాబోలు. ఎంతయినా ఆడపడుచు కదా!

ఇంతలో సుదూరంగా వున్న మూడు నలకల్లో పెద్ద నలకగారు (అంటే మా మావయ్యగారు) మావైపు చూస్తూ చేయి వూపడం కనిపించింది.

"ఒదినా! పెద్దనాన్న మనల్ని రమ్మంటున్నాడు. త్వరగా నడు!" అంటూ చకచకా ముందుకి నడవడం ప్రారంభించింది.

నోరెండిపోతుంటే చీరచెంగుతో చెమటలు తుడుచుకుంటూ ఎలాగో ఓపిక చేసుకుని చేనుకి రెండో చివరకి చేరుకున్నాం.

మేమక్కడికి వెళ్లేసరికి మూడు తరాలూ అక్కడినుండి చుట్టూ నడుచుకుంటూ మళ్లీ వచ్చినవైపుకే వెళ్ళిపోతున్నారు.

'మమ్మల్ని ఇక్కడికి ఎందుకు రమ్మన్నారు? రమ్మన్నవాళ్ళు వచ్చేంతవరకూ ఆగకుండా మళ్లీ వెనక్కి వెళ్లిపోతున్నారేంటి? ఈ ఎండకి వీళ్లకి ఏమన్నా పైత్యం ప్రకోపించిందా?' అన్న

సందేహం కలిగింది నాకు.

"పిన్నీ! ఇక్కడ రేగుపళ్ళున్నాయి. కోసుకుందాం రా!" అంటూ నవ్య పిలిచేసరికి ... 'అసలే నోరెండిపోతుంది. ఏదో ఒకటి నోట్లో వేసుకుందాం' అనుకుని చూస్తే ఏముంది? అవి పండిపోయి తర్వాత దశకు చేరుకుని అంటే ఎండిపోయి వున్నాయి. సరేలే, ఏదో ఒకటిలే అనుకుని కోసుకోవడానికి ఉపక్రమించాను. చేతుల్నిండా పదిముళ్ళు గుచ్చుకుంటే నాలుగుపళ్ళు కోసుకుని హమ్మయ్య అనుకుని వెనక్కి తిరిగి చూసేసరికి మళ్ళీ నలకల్లా మారిపోయిన మా మూడుతరాలూ ఆ చివరికి వెళ్ళిపోయి వున్నారు. వెళ్లినవాళ్ళు వెళ్లినట్లున్నారా? మళ్ళీ చేతులూపడం మొదలు పెట్టారు. ఆ చేతులూపడం చూస్తుంటే సముద్రంలో కొట్టుకుపోయి ఏదో ఒక ద్వీపంలోకి చేరుకుని దూరంగా కనిపించినవాళ్లని కాపాడండి అని సహాయం అడుగుతున్నట్లుగా అనిపించింది (కానీ ఇక్కడ ఆ పరిస్థితిలో వున్నది నేను). వ్యవసాయం చేయడం మాటలు కాదు అని సరోజ అన్న మాటలు నిజమేననిపించాయి. 'ఏదీ ఊరికే రాదు కదా!' అని టీ.వీ. లలో ఎందుకంతగా మొత్తుకుంటున్నారో ఇప్పుడు అర్థమైంది.

"పిన్నీ! తాతయ్య పిలుస్తున్నారు వెళ్దాం పద..." ఈసారి నవ్య హడావిడి చేసింది.

పడుతూ లేస్తూ కాళ్లనిండా ఎండుపుల్లలు గీరుకుపోతుంటే వాటిని తప్పించుకుంటూ చేతిలో వున్న ఎండురేగుపళ్ళు చప్పరించుకుంటూ ఎలాగో ఆ చివరికి చేరుకున్నాము. ఆ ఇద్దరితో కలిసి. అక్కడినుండి ఐదుగురమూ కారుదగ్గరికి నడిచాము. దారిలో మా మావయ్యగారు బొబ్బర్లు ఎండుకాయలు కోసుకున్నారు. నేను ఎండిన బంతిపూలు కోసుకున్నాను. సరోజ పండిన టమాటాలు కోసి తినమని ఇచ్చింది.

కారులో కూర్చుని ఎ.సి. వేసుకొని... వాటర్ బాటిల్స్ ఖాళీ చేసి... 'హమ్మయ్య!' అని వూపిరి పీల్చుకున్నాక... "మమ్మల్ని చేను ఆ చివరికి ఎందుకు రమ్మన్నారు?..." అడిగాను మా మావయ్యగారిని.

"అక్కడ రేగుచెట్టు వుంది కదా! పళ్ళు కోసుకుంటారని!" అన్నారాయన.

'ఎండిపోయిన రేగుపళ్లు కోసుకోవడానికి అంత దూరం నడిపించారా?' మనసులో అనుకొని, రెండో ప్రశ్న అడిగాను.

"మళ్ళీ ఇక్కడినుండి ఎందుకు చెయ్యి వూపి రమ్మన్నారు?" ఈసారి ఏం చెబుతారో అని అనుమానంగా చూస్తూ అడిగాను.


"ఎండ మండిపోతోంది కదా! పాపం ఆడపిల్లలు కదా! ఎండలో ఎక్కువసేపు వుండలేరని తొందరగా రమ్మని చెయ్యూపాను!..." ఎంతో దయగా చెప్తుంటే... మార్చినెలలో మిట్ట మధ్యాహ్నం రెండు ఎకరాల చేనుకి చుట్టు కొలత తెలుసుకొనేలా చేసి చివరికి 'ఎండలో ఎక్కువసేపు వుండలేరంటూంటే... కారులో కూర్చున్న నన్ను చూసి సూర్యుడు భగభగమని నవ్వుతున్నట్లునిపించింది.

అవునులే, "ఏదీ వూరికే రాదు కదా!" అనుకున్నాను చేతిలో వున్న రేగుపళ్ళను చూసుకుంటూ.


## ఈ నెల 'దినం'



**ఏప్రిల్ ఫూల్ డే-ఏప్రిల్-1**






అతి తెలివి
100/100
MATHS 0/100
వందమార్కులలో పది రాలేదని చెప్పాగాని తొంభై వచ్చాయని చెప్పానా...
I DID IT
Rao
నేనెప్పుడూ ఎవరి దగ్గరా 'మోకరిల్లలేదు!!
మీరు చెప్పినట్టే కట్ చేసిన ముక్కలన్నీ మిక్సీలో వేసి ఉగాది పచ్చడి చేశా అంటే..!
మన కర్మలే రోగాల రూపంలో మనల్ని బాధ పెడతాయని మీరు చెప్పింది నమ్ముతాను. కానీ వాటికి మీ దగ్గర ట్రీట్మెంట్ ఉండదంటారా?
DR. KARMESH

# ఓ దెయ్యం ప్రేమ కథ!



యర్రాబత్తిన మునీంద్ర(చైత్ర శ్రీ)
8331844527

**ఆ రోజు మంగళవారం... మాలోకం చిన్న పిల్లకాయలకి మంత్రాలేసి జ్వరాలు తగ్గించే పనిలో ఉన్నాడు.**

**మాలోకం కొడుకు రమేష్ ఈ దెయ్యాలు గియ్యాలేమిటి అంటూ తండ్రిని తిడుతూనే ఉంటాడు. ఎందుకంటే వాడు చదువుకున్నోడు మరి.**

**రమేష్ ఆడుకోవడానికని చేలో చింత తోపుకి వెళ్ళాడు.**

**అక్కడ కబడ్డీ ఆడుతుంటే రమేష్–**

**“ఒరేయ్... క్రికెట్ ఆడుదాం!” అంటూ మిత్రులందరినీ క్రికెట్ ఆడేలా చేశాడు.**

వీళ్ళంతా క్రికెట్ ఆడుకుంటుంటే ఆ పక్కనే ఉన్న చింత చెట్టు మీద రెండు కుర్ర దెయ్యాలు చూస్తూ ఉన్నాయి.

ఆడ దెయ్యం మగ దెయ్యంతో– “నా ప్రియుడా...దుషాణా! మన ప్రేమ మన యువ దెయ్యాలందరికీ ఆదర్శమైనందుకు చాలా ఆనందం. కానీ మనం పెళ్ళి చేసుకొని... వారందరికీ సరైన దారేదో తెలియ జేయాలి.” అన్నది.

దానికి మగదెయ్యం దుషాణుడు “ప్రియా తారకా! నీవన్నట్లు మనం చెట్టాపట్టాలేసుకొని ప్రేమ పావురాల్లా గగన వీధుల్లో విహరించాం. హద్దులు దాటని ఆదర్శమైన ప్రేమ జంటగా అందరికీ ఆదర్శమే. కానీ మన తల్లిదండ్రులకు ఇంకా తెలియదు కదా! మీ నాన్నకి తెలిస్తే నా ఆత్మకి అశాంతి మంత్రమేసి జన్మ జన్మల పాపం అంటకడతాడేమో నని భయంగా ఉంది. నేనొచ్చి మీ ఇంట్లో అడగలేను” అన్నాడు.

తారక– “నువ్వింత పిరికి వాడివనుకోలేదు... నేను నిన్నెలా ప్రేమించాను. హద్దు మీరట్లేదంటే పద్ధతి గల రాకాసి పుంగవుడనుకున్నా... కానీ నువ్వు భీతి భీరువువనుకోలేదు... ఛీ!” అనడంతో దుషాణుడు–

“తారకా! పెద్దలను గౌరవించే మనస్తత్వమే నాది. వాళ్ళ మొహం చూస్తూ నేను మాట్లాడలేను!” అన్నాడు.


“అయితే నేను ధైర్యమున్న వాడినే ప్రేమించాల్సింది. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ధైర్యమున్న వాడ్నే పెళ్ళి చేసుకుంటా. నిన్ను కాదులే!” అని తారక మూతి తిప్పుకుంటుంటే... ఆ చింత కొమ్మపై ఎడమొహం పెడమొహంగా ఇరువురూ కూర్చున్నారు.

కింద క్రికెట్ ఆట బోర్ కొట్టడంతో రమేష్ వాళ్ళ మిత్రులు కబడ్డీ ఆట ప్రారంభించారు. దిగులుగా ఉన్న తారక వాళ్ళ ఆట చూస్తూ ఆనందపడుతోంది. ఒక్కొక్క ఆటగాడు ఒక్కో కూత కూస్తుంటే తారకకు గమ్మత్తుగా ఉంది.

రమేష్ చెట్టు మీద దెయ్యం నాకేం భయ్యం అంటూ కూతకొచ్చి తొడగొడుతూ ఆడుతుంటే తారకకి ముచ్చటేసింది. ఆటలో రమేష్ ఎలాగైనా గెలవాలని సహాయం చేయడానికి పూనుకుంది. రమేష్‌ని అందరూ పట్టుకున్నారు... సెంటర్ లైన్ అందుకోలేక పోతున్నాడు... అప్పుడు తారక పట్టుకున్న వాళ్ళ తలలపై మొట్టికాయలేయడంతో వదిలేశారు. రమేష్ అందర్నీ ఔట్ చేసేసి... “ఎవరనుకున్నార్రా! రమేషిక్కడ! నన్ను చూసి దెయ్యాలే దండం పెట్టి దండేయాల!” అంటూ గర్వంగా తలయెత్తుకున్నాడు. మొట్టికాయలెవరేశారో అర్థంకాక మిత్రులంతా తికమకలో ఉన్నారు.

తారక–“వీడెవడో చాలా ధైర్యవంతుడిలాగున్నాడు. ఒక పరీక్ష పెడదాం!” అనుకొంది.

చెట్టు మీద నుంచి చింతకాయలు అందరి మీద విసిరేస్తుంటే రమేష్ మిత్రులంతా “ఒరేయ్ దెయ్యంరా?... చింత కాయలు మన మీద వచ్చి పడుతున్నాయి చూడండి!...ఇందాక మొట్టికాయలు వేసింది కూడా దెయ్యమే...” అంటుంటే రమేష్ –




“మీరు కూడా ఏందిరా మా నాన్నలాగా!... దెయ్యాలు భూతాలూ అంటూ భయపడు తున్నారు” అన్నాడు.

మిత్రులందరూ పారిపోయినా... రమేష్ ఏ మాత్రం భయపడకుండా ఆ రాలే చింతకాయల్ని ఏరుకొని మూటగడుతున్నాడు.

తారక వాడి ధైర్యానికి ముగ్ధురాలై అలాగే చూస్తూ ఉంది. ఇదంతా చూస్తున్న దుషాణుడు తారక ఎక్కడ వాడిని ప్రేమిస్తుందోనని రమేష్ దగ్గరికెళ్ళి... వీపు విమానం మోత మోగించాడు.

ఒక్కసారిగా కొట్టేటప్పటికి రమేష్ భయపడ్డాడు... కానీ చాలా మొండి ఘటం అవడంతో– “ఎవడ్రా దాక్కొని కొదుతున్నాడు. ధైర్యముంటే ముందుకి రారా!! ”అని పిలుస్తుంటే తారక పక్కున నవ్వి–

“మనలాగా ఏ శక్తులూ లేకపోయినా వాడి గుండె ధైర్యానికి పడిపోయా దుషాణా...ఇక నుంచి నా ప్రియుడు వాడే!”అంటూ రమేష్‌తో పాటు వాళ్ళింటికి వెళ్ళిపోయింది.

దుషాణుడు నిరాశతో ఇంటికెళ్ళి దిగులుగా ఉండడం గమనించిన దుషాణుడి అమ్మ– “ఏమైంది అలా ఉన్నావ్!”అని అడిగింది.

దుషాణుడు జరిగిన విషయమంతా చెప్పడంతో ఆమె తారక తండ్రి దగ్గరికెళ్ళి మానవులను మన దెయ్యాలు మోహించడం విడ్డూరంగా ఉందంటూ వాపోయింది.

తారక తండ్రి క్రూరమైన దెయ్యమైనప్పటికీ శాంతంగా ఆలోచించి–

“అమ్మా! నువ్వేమీ దిగులు పడకు. అంతా మంచే జరుగుతుంది. మానవులు వదరుబోతులు, మాటలు కోటలు దాటినా చేతలు ఉట్టికొట్ట లేనమ్మ స్వర్గానికెక్కనట్లు తుస్సుమనిపిస్తాయి. తారక చిన్నపిల్ల.దానికి అనుభవానికి రానివ్వు. దుషాణా! నువ్వు పిరికి దెయ్యానివి కావు దుర్బుద్ధి గల మానవుల కంటే చాలా మంచి దెయ్యానివి.నువ్వే నా అల్లుడివి... నేను మాటిస్తున్నాను.తారక వచ్చే వరకు వేచి చూద్దాం. రాకపోతే ఆ కపట మానవ మాత్రులు మనకొక లెక్కా! మాయలతో ఆడుకుందాంలే!” అన్నాడు.

దుషాణుడు ఆనందంతో తబ్బిబ్బయిపోయి తారకతో గడిపిన క్షణాలు గుర్తు చేసుకుంటూ గడుపుతున్నాడు.

✦✦✦

రమేష్ ఇంటికెళ్ళిన దగ్గరి నుంచి రకరకాల వింతలు జరుగుతుండడంతో రమేష్‌కి ఏమీ అర్థం కావట్లేదు.స్నానం చేసేటప్పుడు ఎవరో స్నానం చేయించినట్లుండడం, తనకు ఇష్టమైన వంటకాలు ప్రత్యక్షమవడం... తనకు ఎవరో ముద్దులు పెట్టినట్లుండడం... ఇలాంటివన్నీ జరుగుతుంటే రమేష్‌కి భయమేసి తన తండ్రి మాలోకం దగ్గరికెళ్ళి

“ఏమోయ్ మాలోకం! నాకు తెలియకుండా నా చుట్టూ ఏదేదో జరుగుతోంది. నా ఒళ్ళంతా ఎవరో తడిమినట్లు ఉంటుంది. విషయమేంటంటావ్!”అన్నాడు.

మాలోకం... రమేష్ తలపై చెయ్యి పెట్టి– “ఒరేయ్! నేను కాదురా మాలోకం! నువ్వురా!! చదువుకున్న మాలోకానివి... ఆటలాడేదానికి ఎక్కడికంటే అక్కడికెళ్ళద్దురా అంటే...వినవుగా! చదువుకున్నాను, దెయ్యాలు లేవు భూతాలు లేవు అనేవాడివి. నిన్ను ఓ ఆడ దెయ్యం మోహించిందిరా! నువ్వు ఏం డంబాలు పలికావో గానీ...నిన్ను అది వదిలిపెట్టదు.”అన్నాడు రమేష్..

“నాన్నా..సారీ! నీ కాళ్ళు పట్టుకుంటా...నన్ను ఆ దెయ్యం బారి నుంచి రక్షించు ప్లీజ్!” అన్నాడు.


“సరే! నువ్వు గ్రౌండ్‌లో ఏమేమి వాగావో గుర్తు చేసుకో!” అన్నాడు.

రమేష్‌కి ఏమీ గుర్తుకు రావట్లేదు. వీళ్ళ మాటలు వింటున్న పక్కింటి కార్తీక్ వచ్చి– “వీడు ఎవరనుకున్నార్రా...రమేషిక్కడ! దెయ్యాలే దండం పెట్టి, దండేయాలా...”అంటూ ఉంటాడు. అందుకే ఆ దెయ్యం దండేయాలని గట్టిగా ఫిక్స్ అయినట్లుంది” అని పకపక నవ్వాడు.

అప్పుడే షికారుకెళ్ళిన తారక వచ్చి రమేష్‌ని కౌగిలించుకుంది.

రమేష్ ‘దెయ్యం దెయ్యం’ అని అరుస్తున్నా తారక వదలడం లేదు.

మాలోకం “రమేష్ చెవిలో నువ్వు పిరికివాడిలా భయపడి ఏడువ్!” అని చెప్పి వెళ్ళి పోయాడు రమేష్.



“నాకు భయంగా ఉంది. నేను ఆ రోజేదో మా ఫ్రెండ్స్ ముందు నాకు భయం లేనట్లు నటించాను.. నాకు చాలా భయమేస్తుంది. అని ఏడవడం ప్రారంభించాడు. తారకకి వాడి ఏడుపు చూసి చిర్రెత్తుకొచ్చి అద్దంపై నన్ను పెళ్ళి చేసుకుంటావా? రమేష్ అని రాసింది.

రమేష్ బెంబెలెత్తిపోయాడు. గజగజా వణుకుతూ ఉన్నాడు.

తారక– “నువ్వు కూడా దుషాణుడిలా పిరికోడివేనే. మీ మగాళ్ళంతా అంతేనా! ఛీ!...” అంటుండగా తారక ఫ్యామిలీ మొత్తం వచ్చేసింది.

తారక తండ్రి– “తారకా! ఇక్కడేం చేస్తున్నావ్ పదా వెళ్దాం!”అని గద్దించాడు.

తారక–‘రమేష్ కూడా పిరికోడే కదా! మన దెయ్యాల్లోనే పిరికోడిని చేసుకుందాంలే’ అని నిర్ధారణకొచ్చేసి–“నాన్నా! ఏ రాయైతేంలే పళ్ళు రాల గొట్టుకోడానికి నేను దుషాణున్నే పెళ్ళాడుతాలే!”అంటుండగానే...

మాలోకం దెయ్యాల నుంచి రక్షణ కోసం రక్ష విబూధి ఇళ్ళంతా చల్లడంతో దెయ్యాలన్నీ వాటి ఇళ్ళకు వెళ్ళిపోయాయి.

అప్పటి నుంచి రమేష్ కబడ్డీ ఆడితే ఒట్టు!... ఆడినా ‘చెట్టు మీద దెయ్యం నాకేం భయ్యం’ అనే కూత కూస్తే ఒట్టు!!


ట్రైనింగ్
DAYAKAR
ఈ రోజుతో నా పైలెట్ ట్రైనింగ్ పూర్తి అవుతుంది - నా తడాఖా చూపిస్తా!!
నేను విమానాన్ని ఎలా నడుపుతానో చూస్తూ – ఇచ్చే సూచనలను ఖచ్చితంగా అనుసరిస్తూ నడపాలి – అర్థమైందా?
ఓకే సార్!
గుడ్!
వెరీ గుడ్!
ఓ మై గాడ్!! – విమానం కంట్రోల్ అవట్లేదు!!


ఎమర్జెన్సీ లాండింగ్ చెయ్యాలి
DUM
అదృష్టవశాత్తు ప్రాణాలు దక్కాయి! ఇంతకీ డింగిరి ఏం చేస్తున్నాడు ?
DUM
ఈ చివరి టెస్ట్ చాలా కష్టంగా వుంది సార్... మొత్తం మీద పూర్తి చేశాను!!

# పదానందం-20



కూర్పు: **పోపూరి విశ్వనాథ్, 9133197111**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | ■ | 4 |
| | ■ | | ■ | | ■ | 5 | |
| 6 | 7 | | ■ | | ■ | | ■ |
| ■ | | ■ | 8 | | 9 | | ■ |
| 10 | | 11 | | ■ | | ■ | 12 |
| | ■ | | ■ | 13 | | | |
| 14 | | | | ■ | | ■ | |
| ■ | ■ | | ■ | 15 | | | |

**ఆధారాలు:**

**అడ్డం:**

1. మర్యాదాపురుషోత్తముని పవిత్రపర్వదినం (6)
5. జగడం (2)
6. మొదలు సరిగాలేదు (3)
8. పోపులపెట్టేలోని ఒక దినుసు (4)
10. సమస్యలు, బాధ్యతలతో కొట్టుమిట్టాడడం (4)
13. పెళ్లికానివాడు సరిగాలేదు (4)
14. తెలుగులోవెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక (4)
15. అన్నీచేసి ఏమీ తెలియనట్లుండే గడసరి చెదరిపోయింది (4)

**నిలువు**

1. ఇది చుట్టడమంటే మొదలుపెట్టడం (3)
2. ఒక తెలుగుపద్యవృత్తం, ఏనుగు (3)
3. ఇలా ఏడుస్తారట (4)
4. స్నేహం (2)
5. ఇదిచేస్తే ఒకరిపై ద్వేషం ఉన్నట్లు (3)
7. ఆరాటం (3)
8. నెల సంపాదన (2)
9. తెలుగులో షేక్ హాండ్ (5)
10. ఒకరికిచ్చే మాటసాయం (3)
11. ఇది గొప్పనందీశ్వరుని పుణ్యక్షేత్రం (4)
12. తప్పుకి శిక్షగాకట్టే డబ్బు (4)

సమాధానం వచ్చే సంచికలో

**గత సంచిక సమాధానం**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 సు | కు | మా | 2 రం | ■ | 3 అ | పా | 4 రం |
| నా | ■ | ■ | 5 ప | ద్ధ | తి | ■ | త |
| 6 యా | దృ | 7 శ్చి | కం | ■ | 8 వి | చా | రం |
| సం | ■ | మం | ■ | ■ | న | ■ | ని |
| ■ | 9 వే | ప | ■ | 10 ని | యం | 11 త | ■ |
| 12 ఆ | గం | ■ | 13 ఆ | దా | ■ | 14 ల | డ్డూ |
| వే | ■ | 15 హా | ■ | 16 న | ర్జ | గ | ■ |
| 17 శం | దే | సం | ఘ | మే | ■ | 18 డ | బ్బు |


**ఇంటిల్లిపాదినీ నవ్వించే పని పెట్టుకున్న ఏకైక తెలుగు హాస్య మాస పత్రిక**



**చందాదారులుగా చేరండి.**
**నవ్వుని మీ స్వంతం చేసుకోండి!**



Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001. fone: 9676444548

ISO 9001:2015 NAAC 'A++' GRADE CYCLE 4

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE

(Sponsored by S.K.P.V.V. Hindu High Schools' Committee), (AUTONOMOUS)

Kothapeta, Vijayawada - 520 001. Contact: 9182907747

Estd.1965

SKPVV INSTITUTIONS Educating the Community since 1907



Dr.T.SRINIVASU
Secretary & Correspondent
K.B.N.College (Autonomous)
Vijayawada

# First Choice

## for Bright future @ KBN College

DIAMOND JUBILEE CELEBRATIONS 1964-2024 60 Years KBN COLLEGE NAAC A++ | UGC CPE

## OUR ACHIEVEMENTS

A++ GRADE CGPA 3.53 ACCREDITED BY NAAC





JEE Mains 2025
B.Yeswanth Sai, Sr. MPC
got 99.95 Percentile



NEET
N.Pavani Swetha, Sr. BiPC
got 96.95 Percentile



IPE M. Harshini,
Sr. CSE got 988



IPE D. Bhoomika,
Sr. CSE got 988



A.Jyothi Mallika of
(MSCS) received
Rs. 1,00,000 award under
Community Service Project



Sk. Dunisha, (BBA)
received a Rs. 2,00,000
grant under the
Niti Aayog Scheme



P.Bharat Kumar
International Award
in Power Lifting



B.Satya
Received Andhra Pradesh
State Best Sports woman
Award -2025

## Our Recruiters

90% Placements for the year 24-25

Google, WIPRO, TATA CONSULTANCY SERVICES, Tech Mahindra, L&T, Mahindra Satyam, Infosys, BYJU'S, GENPACT, accenture High performance. Delivered., AXIS BANK, ASTRIN AVIATION, SBI